


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




# ఆదిలాబాద్

## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్





భక్తులతో కిటికీలాడిన ఆలయక్యులైన్లు

వేకువ జాము నుండి అక్షరాభ్యాస పూజలకై తరలివచ్చిన భక్తులు

మూడు గంటల సమయం పట్టిన అమ్మవారి దర్శనం

ఆలయ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు

### భక్త జనసంద్రం

# బాసర పుణ్యక్షేత్రం

**బాసర జనవరి 23 ప్రజా జ్యోతి**

బాసర ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర సరస్వతి అమ్మవారి క్షేత్రం శుక్రవారం భక్తజన సంద్రంగ ఏర్పడింది వసంత పంచమి అమ్మవారి జన్మ నక్షత్రం కావడంతో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర తమిళనాడు కర్ణాటక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు తమ చిన్నారులకు అక్షర శ్రీకర పూజలు జరిపించడానికి భారీగా తరలివచ్చారు పవిత్ర పుణ్య గోదావరి నదిలో పుణ్యస్థనాల ఆచరించి అమ్మవారి దర్శనార్థం క్యూలైన్లు బారులు తీరారు అర్ధరాత్రి ఒంటిగంట నుండి భక్తులు చేరుకోవడంతో క్యూ లైన్ లలో భక్తులతో కిటకిట లాడాయి భక్తులు తమ చిన్నారులకు అమ్మవారి చెంత అక్షర స్వీకార పూజలు జరిపించి అమ్మవారి దర్శనం చేసుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు సుమారు అమ్మవారి దర్శనానికి మూడు గంటల సమయం కావడంతో క్యూలైన్లలో భక్తులకు స్వచ్ఛంద సేవ సంస్థలు మరియు ఆలయ అధికారులు పాలు బిస్కెట్ పంపిణీ చేశారు ప్రత్యేక అక్షరాభ్యాసాలు 3850 సాధారణ అక్షరాభ్యాసాలు 2475 మరియు ప్రత్యేక దర్శనలు 5770, జరిగాయి సుమారు అమ్మవారి ఆలయానికి లడ్డూ పులిహోర తదితర టికెట్ల ద్వారా 56 లక్షల 38వేల 25 రూపాయలు ఆదాయం సమకూరింది



### రాబోయే గంగాపూర్, బాళేశ్వర స్వామి జాతరల

## పటిష్టమైన చర్యలు చేపట్టాలి

- శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు అవగాహన
- కలిగించి, సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి
- బెట్టింగ్, జూదం, మట్కా, గంజాయి లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ నితిక పంత్


14




## అలనాటి అపురూప దైవా రూపం.. గ్రామంలో కొలువు దీరెందుకు వస్తే


16

# ప్రాణదాతలుగా మారిన హోంగార్డులు

- బాసరలో భక్తునికి సి.పి.ఆర్ చేసి ప్రాణాలను రక్షించిన హోం గార్డులు
- ప్రాణాన్ని రక్షించిన హోం గార్డులను అభినదించిన జిల్లా ఎస్పీ

**నిర్మల్, జనవరి 23 ( ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా బాసర కేంద్రంలో వసంత పంచమి సందర్భంగా శ్రీ జ్ఞాన సరస్వతీ దేవిని దర్శించుకునేందుకు వచ్చిన మంచిర్యాల జిల్లాకు చెందిన సిద్ధం తిరుపతి ఆలయ క్యూ లైన్‌లో నిలబడి ఉండగా, ఒక్కసారిగా అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. ఈ ఘటనను గమనించిన అక్కడ విధుల్లో ఉన్న హోమ్ గార్డులు ఇంద్రకరణ్ రెడ్డి, గణేష్, నారాయణ వెంటనే అప్రమత్తమై, తక్షణమే సీ పి ఆర్ నిర్వహించి ప్రథమ చికిత్స అందించారు. వారి సకాలిక చర్యల వల్ల భక్తుడి ప్రాణాలు నిలిచాయి. తర్వాత అతనిని తక్షణమే వైద్య సిబ్బందికి అప్పగించి, సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ



సందర్భంగా హోమ్ గార్డుల ధైర్యసాహసాలు, మానవీయత, బాధ్యతాయుతమైన విధుల నిర్వహణ ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ, అధికారులు అభినందించారు.

# బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ లో చేరిన మాజీ కౌన్సిలర్



**నిర్మల్, జనవరి 23 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ డి. శ్రీనివాస్ ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. వారితో పాటు పట్టణ ముఖ్య నాయకులు భూమన్న, ఆనంద్, ఈశ్వర్, రమేష్, విజయ్, వరప్రసాద్, దత్తు పలువురు యువకులు బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, నాయకులు శనిగరపు చిన్నయ్య, రంజిత్, బంటి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచుల కుటుంబాలు కళ్యాణలక్ష్మి ఆర్థిక సహాయం సద్వినియోగం చేసుకోవాలి





- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్
- పలువురు లబ్ధిదారులకు క ళ్యాణ్ లక్ష్మి ఆర్థిక సహాయం

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 23, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడపడుచుల పెళ్లిలకు ఇబ్బం దులు కలగకుండా అందజేస్తు న్న ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసు కోవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ కోరారు. అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రధాన అతిథిగా అది లాబాద్ మున్సిపల్ కార్యాల యం వద్ద నిర్వహించిన కళ్యా ణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ కా ర్యక్రమంలో మండల వారీగా లబ్ధిదారులకు చెక్కులు పంపి ణీ చేశారు. అదిలాబాద్ అర్బన్ 162 చెక్కులు, మావళ మండలం 27 చెక్కులు పంపిణీ చేసిన అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ, ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో వివాహం అనం తరం వారం రోజుల్లోనే కళ్యాణ లక్ష్మి సహాయం విడుదల చే యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. వివాహ ఖర్చుల కారణంగా తల్లిదండ్రు లు అప్పులు చేసి వడ్డీల భారం భరించాల్సి వస్తోందని, ఆ భా రం తగ్గించేందుకే తాను ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. పేద కుటుంబాల ఆడపిల్లల వివాహానికి ప్రభుత్వం అందిస్తు న్న ఈ పథకం ఎంతో ఉపయో గకరమని, ఇది అనేక కుటుం బాలకు ఆర్థిక భరోసా కల్పి స్తోందని అన్నారు. ఈ కార్య క్రమానికి సంబంధిత మండ లాల తహసీల్దార్లు, ప్రజాప్రతి నిధులు, స్థానిక నేతలు, మహి ళా సంఘాల ప్రతినిధులు తది తరులు హాజరయ్యారు.



# చాప కిందా నీరుల జేఏసీ ఉద్యమం

ఇంటి గ్రేటర్ స్కూల్ నిర్మించాలంటూ 4 మండలాల్లో బంద్ విజయవంతం

**ఖానాపూర్ జనవరి 23 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ నియోజకవర్గానికి ఇటీవల మంజూరైన ఇంటి గ్రేటర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం ఖానాపూర్ పాత తాలూకా ఖానాపూర్ కడెం పెంబి దస్తురా రాబాదు మండల ప్రాంతాల్లోనే ఏర్పాటు చేయాలని జేఏసీ ఏర్పడింది దీంతో ఈ ఉద్యమం ఒకటే మండలానికి చెందిన నాయకులే పాల్గొని ధర్నాలు ఎమ్మార్వో స్థాయి నుంచి కలెక్టర్ వరకు వినతి పత్రాలు పత్రికా ప్రకటనలు సమావేశాలు బందులు నిర్వహించారు అయితే అందుకు భిన్నంగా శుక్రవారం జేఏసీ నాలుగు మండలాలకు బంధు పిలుపునిచ్చింది దీంతో నాలుగు మండలాల్లో బందు విజయవంతం అయ్యింది ఇలా గడచిన కాలాన్ని పట్టి చూస్తే ఇప్పుడిప్పుడు ఈ ఉద్యమం చాప కింద నీరుల చెలరేగు తోందని పలువురు వ్యాఖ్యాని స్తున్నారు బందు సందర్భంగా నాలుగు మండలాలకు చెందిన జేఏసీ సభ్యులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు



# డ్రైనేజీ , కాలువ పనులు ప్రారంభం

**మామడ జనవరి 24 ( ప్రజా జ్యోతి):** మమడ మండలంలోని పొన్కల్ గ్రామంలో ఇందిరమ్మ కాలనీలో గల గత పదిహేను సంవత్సరాల నుంచి ఉన్న డ్రైనేజీ , నీటి కాలువ పనులను ఇటీవలే పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన చిట్యాల లక్ష్మి రాజ రెడ్డి , వార్డు సభ్యుడు నిమ్మ తోట గంగారెడ్డి కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారంభించారు. గ్రామం లో ప్రధాన సమస్య గా ఉన్న ఇందిరమ్మ కాలనీ లోని డ్రైనేజీ, నీటి కాలువ పనులను ప్రారంభించినందుకు కాలని వసూలు అంత నాయకులు సర్పంచ్ చిట్యాల లక్ష్మి రాజ రెడ్డిని మరియు వార్డు సభ్యుడు నిమ్మ తోట గంగా రెడ్డి పై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి , వి. రవి, సుబ్బారావు, వంశీ కృష్ణ, రఫీ, లక్ష్మణ్ తో పాటు కాలని వాసులు ఉన్నారు



# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్య క్షుడు సామ రూపేష్ రెడ్డి**

**సాంగిడి లో ఇందిరమ్మ చీరలు పంపిణీ**

**బేల, జనవరి 23, (ప్రజా జ్యోతి):** మహిళలు ఆత్మ గౌరవాన్ని చా టాలనే సదుద్దేశంతో తెలం గా ణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవం త్ రెడ్డి నాయకత్వంలో మహి ళా శక్తి ద్వారా ఇందిరమ్మ చీర లను పంపిణీ చేస్తున్నారు. ఇం దులో భాగంగా శుక్రవారం ఆది లాబాద్ జిల్లా బేల మండలం లోని సాంగిడి గ్రామ మహిళ లకు యువజన కాంగ్రెస్ ఆది లాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి ఆధ్వర్యం లో సర్పంచ్ భూపతి రెడ్డి,ఉప సర్పంచ్ జిమ్మ శేఖర్ తో కలిసి ఈ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సామ రుపేష్ రెడ్డి వారితో కలిసి మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజల కండగా ఉంటుందన్నారు. మహిళా శక్తి ఆధ్వర్యంలో చీరల పంపిణీ కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఎక్క డికైనా వెళ్లేందుకు ఉచిత బ స్సు సౌకర్యం కల్పించిన ఘన త సీఎం రేవంత్ రెడ్డి కే దక్కు తుందన్నారు. ఇప్పటికే గ్రామం లో అర్హత గల ప్రతి కుటుంబా నికి ఉచిత కరెంటును అంది స్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాబో యే ఎన్నికల్లోను ఆదరించి అ ఖండ



మెజార్టీతో గెలిపించి మరిన్ని సేవలందించేందుకు అవ కాశం కల్పించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు వినోద్, మంచికంటి సాయి, మంచి కంటి ఉషన్న, సిద్రప్ సునిల్, గెడం సతీష్, ర నీల్,బేల మండల యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆ ర్డినేటర్ మేకల జితేందర్, కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు సామ నర్సారెడ్డి, సుధాకర్, సునీల్ తదితరులు ఉన్నారు.

# పాక్ పట్ల గ్రామానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ రాక

**నిర్మల్, జనవరి 23, (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా సొన్ మండలం పాక్ పట్ల గ్రామంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బి. వెంకటయ్య దళితుల భూమీ అక్రమణపై విచారణ జరుపుతారని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,నిర్మల్ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ ఒక ప్రకటనలో తెలిపారు.దళితురాలైన పుష్ప, తదితరుల భూమిని గ్రామాభివృద్ధి కమిటి ముసుగులో రోడ్డు పేరుతో అక్రమించారన్నారని,విడిసి అన్యాయాన్ని ప్రశ్నించినందుకు దళితులను సాంఘిక బహిష్కరణ చేశారని అన్నారు. కమిషన్ గ్రామంలో విచారణ చెస్తారని తెలిపారు. జిల్లా



లోని ఎస్సీ ఎస్టీ సంఘ సభ్యులు నాయకులు హాజరు కావాలని కోరారు. వీరితో రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకట స్వామి,బిఎస్ఐ జిల్లా అధ్యక్షుడు, కొంతం మురళీ, జిల్లా ఉపాధ్యక్షులు ఈరోళ్ళ పురుషోత్తం, దేవుళ్ల మధుకర్, కప్పకంటి సురేష్, అలుగు నరేందర్, రాజేశ్వర్, రత్నయ్య తదితరులు ఉన్నారు.

# ఉపాధి కూలీల నోట్లో మట్టి కొడుతున్న మోడీసర్కార్

- కేంద్రం నిధులు తగ్గించి పని దినాలు పెంచడం ఎలా సాధ్యం
- మహాత్మ గాంధీ పేరు తొలగింపు రాజకీయ రాక్షస క్రీడ
- పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి

**బోథ్, జనవరి 23 (ప్రజా జ్యోతి):** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చుతూ, పని దినాల పెంపు పేరు చెప్పి నిధులు తగ్గించి ఉపాధి కూలీల కడుపులో మట్టి కొడుతున్నదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల విమర్శించారు. బోథ్ మండలంలోని ధన్నూర్ బి గ్రామపంచాయతీ పరిధిలోని కండిగుట్ట వద్ద ఉపాధి హామీ కూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాలపై భారం పెంచుతూ, ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి, సాంకేతికత పేరుతో నిధులు నిలుపుదల చేస్తూ పలు రకాలుగా కూలీలపై భారాన్ని పెంచుతున్నారని, నూతన చట్టంలో డిమాండ్ రహిత పని విధానాన్ని, అధికారులు గ్రామాలలో పనులు సూచించడాన్ని, ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం కింద మార్చడం అంటే పార్లమెంట్ కు సంబంధం లేకుండా ఇష్టారితిన మార్పులు చేర్పులు చేసే అవకాశం ఈ ప్రభుత్వం కల్పించిందని లోపలను సవరించాలని డిమాండ్ చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో నుండి రాజకీయ దురుద్దేశం గానే మహాత్మా గాంధీ పేరును, ఉపాధి చట్టానికి తూట్లు పోలుస్తూ రాజకీయ రాక్షసక్రీడను బిజెపి ప్రభుత్వాలు



ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు రాజకీయ సైద్ధాంతిక అవగాహన భావజాలాల పేరిట పేద బడుగు బలహీన వర్గాల హక్కులను కాలరాయడం మంచిది కాదని, ఉపాధి హామీ చట్టాన్ని సవరించే వరకు, పాత పద్ధతిలో కొనసాగించేంతవరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు





# పోన్కల్ అంగన్వాడి కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసం

మమడ మండలంలోని పొన్కల్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో వసంత పంచమి సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ లక్ష్మీ -రాజ రెడ్డి మరియు ఉప సర్పంచ్ పారిపెల్లి రాజా రెడ్డి కి అంగన్వాడి టీచర్లు శాలువాతో సన్మానించి, పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రామ, రాధా, సలోమీ, ఇందిరా, రేణుకా మరియు పిల్లలు వారి యొక్క తల్లి దండ్రులు ఉన్నారు.

# బాసర సరస్వతి ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యేలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్**



**నిర్మల్, జనవరి 23 (ప్రజా జ్యోతి):** వసంత పంచమి సందర్భంగా నిర్మల్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర సరస్వతి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి , ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి, శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు రితేష్ రాథోడ్, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి తో పాటు జిల్లా బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ పనులు ప్రారంభం

**లక్ష్మణ చాంద, జనవరి 23 (ప్రజా జ్యోతి) :** మండలంలోని చామనపల్లి గ్రామంలో నర్సరీ పనులను శుక్రవారం రోజున గ్రామ సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్ ప్రారంభించారు. నర్సరీలో అవసరమయ్యే వివిధ రకాలైన మొక్కలను పెంచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంగారెడ్డి, కార్యదర్శి వనిత పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమి కబ్జా

- 14 మందిపై కేసు నమోదు
- మున్సిపల్ ప్రదేశంలో, మున్సి పాలిటీ అనుమతులు లేకుండా కబ్జాకు ప్రయత్నం
- మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీస్ స్టేష న్ లో కేసు
- కబ్జా వెనుక ఎంతటి వారి ఉన్న వారిని ఉపేక్షించేది లేదని హె చ్చరిక

టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగ రాజు



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 23, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ప్రదేశంలో స్థలాన్ని కబ్జా చేయాలనే దురుద్దేశంతో వడ్డెర కాలనీ చెందిన వ్యక్తులు ఆ ప్రాంతంలో వెళ్లి అక్రమంగా పనులు ప్రారంభించిన నేప థ్యంలో ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమో దు చేయడం జరిగిందని ఇన్స్పెక్టర్ కె నాగరాజు తెలిపారు. ప్రభుత్వ భూమిని కబ్జా కు య త్నించడంతో అడ్డుకోబడిన ప్ర భుత్వ అధికారులకు పోలీసు లపై తిరగబడి, వాగ్వాదానికి పాల్పడగా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కబ్జాకు సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిపై చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. వడ్డెర కాలనీ వాటర్ ట్యాంకు వద్ద అనుమతులు లే కుండా భూమి పూజలు చేసి మున్సిపాలిటీ స్థలాన్ని కబ్జాకు ప్రయత్నించిన 14 మంది నిందితులపై కేసులు నమోదు చే సినట్లు తెలిపారు.ర్యాపన్ నారాయణస్వామి, మంజుల సా యిరాం,దండుగుల తిమ్మయ్య చింత రెడ్డి,మంజుల శ్రీనివాస్, కార్తీక్, ర్యాపన్ రవి,మక్కల లక్ష్మణ్,దండగుల రాజేష్, మంజుల అనిల్, మంజులకిషోర్, మంజుల చిన్న బాయి, మంజుల పాపమ్మ,సాయన్న, ల పై కేసు నమోదు చేసి నట్లు తెలిపారు.

# పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట ప్రభుత్వం





**బాసర జనవరి 23 ప్రజాజ్యోతి :** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన బాసర సరస్వతి అమ్మవారి వసంత పంచమి వారోత్సవాలు ఘనంగా జరిగాయి శుక్రవారం వసంత పంచమి అమ్మవారి జన్మ దినం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్య అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి దర్శించుకున్నారు వీరికి ఆలయ పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు అనంతరం దాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్య అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు వీరికి ఆలయం పండితులు శాలువాతో సత్కరించు అమ్మవారి ప్రసాదాన్ని అందించారు వీరి వెంట ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సి పి ఆర్ చేసి భక్తుడిని కాపాడిన ఆలయ హోంగార్డులు



**బాసర జనవరి 23 ప్రజా జ్యోతి :** బాసర అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన మంచిర్యాలకు చెందిన సిద్ధం తిరుపతి అనే భక్తుడికి గుండెపోటు రావడం జరిగింది దీంతో ఆలయంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు ఇంద్రకన్ రెడ్డి గణేష్ సిఆర్పి చేసి కాపాడారు అనంతరం వారి కుటుంబ సభ్యులు హాస్పిటల్ కు తరలించారు ఆలయంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు చాకచక్యంగా సిఆర్పి చేసి ప్రాణాలు కాపాడంతో భక్తులు అధికారులు ఊపిరిపించుకున్నారు వీరిని ఆలయ అధికారులు పోలీసులు అభినందించారు

## శ్రీ సరస్వతి శిశుమందిర్ లో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం



**నేరడిగొండ జనవరి 23( ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండలం లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్లో వసంత పంచమి ని పురస్కరించుకుని ప్రధానోపాధ్యాయురాలు మీనా సామూహిక అక్షరాభ్యాస మహోత్సవమును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, బాసర జ్ఞాన సరస్వతి కుంకుమను,అమ్మవారి ఫోటోను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 7వ వార్డు సభ్యులు సబ్లె కవిత - సంతోష్ సింగ్, చిన్నారులకు శివానంద మహారాజు అక్షరాభ్యాసం చేయించి, పలకలను పంపిణీ చేశారు. పాఠశాల వసంత పంచమి విశిష్టతను, జ్ఞానం, సంగీతం, కళ అభ్యాసానికి స్వరూపమైన సరస్వతీ దేవిని ఆరాధిస్తామని, విద్యా ప్రయాణాన్ని ప్రారంభిస్తారని, వసంత పంచమి జ్ఞానం విలువను ,సృజనాత్మకతను స్వీకరించాలని ,ప్రకృతి సౌందర్యాన్ని అభినందించాలని తెలియజేస్తుంది.అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సబ్లె కవిత - సంతోష్ సింగ్, ప్రధానోపాధ్యాయురాలు మీనా, ఎలేటి దేవేందర్ రెడ్డి, పాల రాజేశ్వర్,రాములు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదనికి గురైన ఇల్లును పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ - ఆడే గజేందర్

ఆర్థిక సహాయం అందజేసి. ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని హామీ.

**నేరడిగొండ జనవరి 23 ( ప్రజా జ్యోతి):** నేడు నేరడిగొండ మండలంలోని కుప్టీ గ్రామానికి చెందిన దూల భూమన్న ఇల్లు నిన్న ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురి కావడంతో నేడు వారి ఇంటికి వెళ్లి పరిశీలించి. అధైర్య పడకు అండగా ఉంటానని వారికి ఆర్థిక సాయం చేస్తా ప్రభుత్వం నుండి ఇందిరమ్మ ఇల్లు కల్పిస్తానని హామీ ఇచ్చారు.వారి వెంట స్థానిక సర్పంచ్ గోదావరి,- లస్మన్న, ఉప సర్పంచ్, ఆడెపు రవి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ మందుల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణ, షేక్ అలీ, మురళిగౌడ్,లస్మన్న వార్డు సభ్యుల గ్రామస్తులు ఉన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ

**మమడ జనవరి 24 ( ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా మమడ మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ పక్కన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ చేయడం జరిగింది మామడ గ్రామ0 లోని మాల సంఘం ఆధ్వర్యంలో నూతన విగ్రహం నిర్మించి ఈరోజు ప్రారంభించారు ఈ కార్యక్రమం లో ఈ ముఖ్య అతిథిగా హాజరైన గాయిది పల్లి మాజీ సర్పంచ్ రాథోడ్ రాందాస్ గారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ ఇచ్చిన స్వేచ్ఛ భారత రాజ్యాంగం వల్లనే ఈరోజు న్యాయ వ్యవస్థ అందరికీ సమానంగా పనిచేస్తుందని ఆయన కృషితోనే ఎన్నో మంచి పనులు జరిగాయని అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటల వెంకటస్వామి అంబేద్కర్ యువజన సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ మాల మహానాడు మామడ మండల అధ్యక్షుడు దేవోల్ల మధుకర్ గారు మామడ మండల మాల మహానాడు ప్రధాన కార్యదర్శి తప్పకుండా సురేష్ మామడ గ్రామ మాల సంఘం గౌరవ అధ్యక్షులు అలుగునూరి నరేందర్ అధ్యక్షులు చిలుక సుధాకర్ మామడ గ్రామ సర్పంచ్ పందిరి చంద్రకళ సురేందర్ కొరిటికల్ మాజీ సర్పంచ్ నల్ల లింగారెడ్డి మామడ మాజీ సర్పంచ్ బాపయ్య మామడ గ్రామ సర్పంచ్ పందిరి చంద్రకళ సురేందర్ ఉప సర్పంచ్ ప్రవీణ్ బి యస్ ఐ జిల్లా అధ్యక్షులు కొంత మురళి ఎర్రోళ్ల పురుషోత్తం తలారి రాజన్న మాజీ సర్పంచ్ హనుమ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి నాయకులు అంబేద్కర్ వాదులు గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు



# రైతులకు యాంత్రిక వ్యవసాయ ఉపకరణాల పంపిణీ

**పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**నిర్మల్, జనవరి 23 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద మంజూరైన యాంత్రిక ఉపకరణాలను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి రైతులకు అందజేశారు. ఇందులో భాగంగా రొటావేటర్, పవర్ స్ప్రే, గ్రాస్ కట్టర్ పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు గుండంపల్లి సర్పంచ్ తక్కల రమణ రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి తో పాటు రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉపాధి కల్పనకు మ త్స్యరంగం మంచి అవకాశం





**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**

**సాత్నాల ప్రాజెక్టు లో రొయ్య పిల్లలు విడుదల**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 23, (ప్రజా జ్యోతి):** నిరుద్యోగ యువతకు మత్స్య రంగం మంచి ఉపాధినిస్తుంద ని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల్ శంకర్ స్పష్టం చేశారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సాత్నాల ప్రాజెక్టులో ని ర్వహించిన రూ.3 లక్షల విలు వైన రొయ్య పిల్లల (రొయ్యసీ డ్) విడుదల కార్యక్రమంలో పా ల్గొన్నారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ మత్స్య రంగం యువతకు ఉపాధి కల్ప నకు మంచి అవకాశాలు ఉన్న రంగమని పేర్కొన్నారు. ప్రస్తు తం ఈ ప్రాంతంలో ఉపాధి అ వకాశాలు పరిమితంగా ఉన్నా యని, ఇలాంటి మత్స్యాభివృ ద్ధి కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తే గ్రామీణ యువత కు స్థిరమైన ఉపాధి అవకాశా లు కల్పించవచ్చని తెలిపారు. ప్రభుత్వం ఇటీవల మత్స్యాభి వృద్ధి కోసం ప్రవేశపెట్టిన కేజ్ వీల్ సాంకేతికతను సద్విని యోగం చేసుకుంటూ ఈ సాం కే తికతను సాత్నాల, మత్తడి వాగు, పెండల్వాడ చెరువుల్లో అమలు చేయించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇ చ్చారు. దీని ద్వారా చేపల ఉ త్పత్తి పెరిగి, స్థానిక మత్స్యకా రుల జీవనోపాధి మెరుగు ప డుతుందని తెలిపారు. పెండల్ వాడ చెరువు అభివృద్ధికి సం బంధించి ప్రభుత్వం నుండి ని ధుల మంజూరు కోసం తాను సీరియస్‌గా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. అవసర మైన నిధులు సాధించి చెరువు అభివృద్ధి పనులు వేగవంతం చేయడంతో పాటు, మత్స్యకా రుల సంక్షేమానికి సంబంధించి న ప్రతి అంశంలో తనవంతు బాధ్యతగా పనిచేస్తానని స్ప ష్టం చేశారు. ప్రాజెక్టులలో రొ య్య పిల్లల విడుదల కార్యక్ర మాలను ప్రభుత్వం ఆలస్యం చేయకుండా సకాలంలో చేప ట్టాలని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమాలు ఆల స్యం అయితే మత్స్యకారుల జీవనాధారం పై ప్రతికూల ప్ర భావం పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. మ త్స్య రంగ అభివృద్ధి ద్వారా ఉ పాధి కల్పనతో పాటు ఆర్థిక అ భివృద్ధి సాధ్యమవుతుందని, ప్రభుత్వం ఈ తరహా కార్యక్ర మాలకు మరింత ప్రాధాన్యం ఇ వ్వాలని ఎమ్మెల్యే సూచించా రు. ఈ కార్యక్రమంలో మత్స్య కారులు, నాయకులు సంతోష్, సుభాష్, పోతురాజు, రమేష్, గంభీర్ స్వామి, గోపతి ప్రమో ద్, రవి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వసంత పంచమి మహోత్సవం

**సారంగాపూర్, జనవరి 23,ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాల లో వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవి పూజ, అనంతరం నూతన విద్యార్థులు అక్షరాభ్యాసము,వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సముద్రాల గీత , ప్రిన్సిపాల్ విమల,విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పొన్కల్ గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

**మమడ జనవరి 24 (ప్రజా జ్యోతి):** మామడ మండలం పొన్కల్ గ్రామంలో నూతన డ్రైనేజీ నిర్మాణ పనులను సర్పంచ్ లక్ష్మీ రాజిరెడ్డి, వార్డు మెంబర్ నిమ్మతోట లహరి గంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సర్పంచ్ గా గెలుపొందిన కొద్ది రోజులకే గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. 14వ వార్డులో గత 15 సం.లుగా డ్రైనేజీ లేకపోవడంతో వర్షాకాలంలో వర్షం నీటితో ఇబ్బందులకు గురయ్యే వారిమని కాలనీవాసులు తెలిపారు.





# ఉట్నూర్ నూతన ఎస్ హెచ్ఓ గా గుంపుల విజయ్

**జిల్లా ఎస్పీకి పూల మొక్క అందజేసి బాధ్యతల స్వీకరన**

**ఉట్నూర్, జనవరి 23, (ప్రజా జ్యోతి):** సాధారణ బదిలీల్లో భాగంగా శుక్రవారం ఉట్నూర్ ఎస్ హెచ్ ఓ గా గుంపుల విజయ్ బాధ్య తలు స్వీకరించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ కి పూల మొక్క అంద జేసి బాధ్యతలను స్వీక రించా రు. 2020 బ్యాచ్ కు సంబం ధించిన ఎస్సై ఇదివరకు ఆసి ఫాబాద్ స్పెషల్ బ్రాంచ్ ఎస్సై గా పనిచేస్తున్న జి విజయ్ ఉ ట్నూర్ ఎస్సైగా బాధ్యతలను స్వీకరించినన్నారు. విభిన్న సం స్కృతులు, మతాల మధ్య కలిసి ఉన్న పట్టణం ఉట్నూరు లో, అసాంఘిక కార్యకలాపా లు జరగకుండా పర్యవేక్షించా లని సూచించారు.

# ఇచ్చోడ నూతన ఎస్సై గా గోకుల రమేష్

**జిల్లా ఎస్పీకి పూల మొక్క అం దజేసి బాధ్యతల స్వీకరన**



**ఇచ్చోడ, జనవరి 23,( ప్రజా జ్యోతి):** సాధారణ బదిలీల్లో భాగంగా శుక్రవారం ఇచ్చోడ ఎస్సైగా గో కల రమేష్ బాధ్యతలు స్వీక రించారు. ఈ మేరకు జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ని కలిసి పూల మొక్క అందజే సి బాధ్యతలను స్వీకరించారు. 2020 బ్యాచ్ కు సంబంధించి న ఎస్ఐ ఇదివరకే ఆర్మూర్ ప ట్టణంలో ఎస్సైగా విధులు ని ర్వర్తించి ఇచ్చోడ ఎస్ఐగా బది లీ అయ్యారు. ప్రస్తుతం ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓగా బండారి రా జు ఉండగా ఇచ్చోడ కు అద నంగా నూతనంగా ఎస్సై రమే ష్ ను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ స్థానంలో ఉన్న ఎస్ఐవి పురుషోత్తం ఇ దివరకే బోథ్ ఎస్ హెచ్ ఓగా బదిలీ అయ్యారు.

# తెలంగాణ రాష్ట్రంలో భవిష్య త్తు బిజెపిదే

**ఎమ్మెల్యే పాయల శంకర్**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 23, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో భవిష్య త్తు భారతీయ జనతా పార్టీ దే నిని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఆదిలాబాద్ లోని పార్టీ కార్యా లయంలో బిజెపి శ్రేణులతో స మావేశం నిర్వహించారు. ము న్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపు పై తీసుకోవాల్సిన కార్యచరణ పై చర్చించారు. ఆదిలాబాద్ ము న్సిపల్ ఎన్నికలపై జాతీయ నాయకత్వం దృష్టి సారించిం దని పేర్కొన్నారు. పార్టీ నియ మా వళిని ప్రతి ఒక్కరు పా టించాలని సూచించారు. ప్రజ లు నేడు బిజెపి నాయక త్వం పై విశ్వాసంతో ఉన్నారన్నారు. 49 వార్డుల్లో పార్టీ అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా పని చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్, ఘటిక క్రాంతి, రాజు, మాధవరావు, వె ధవ్యాస్, నాయకులు పాల్గొ న్నారు.



# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఖా నాపూర్ లోనే నిర్మించాలి

**అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో**

**కడెం,జనవరి23:( ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ కు మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూ ల్‌ను ఉట్నూర్‌కు తరలించడాన్ని నిరసిస్తూ కడెం మండల కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీల నాయకుల ఆధ్వర్యం లో కడెం లోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్దనున్న నిర్మల్ - మం చిర్యాల ప్రధాన రహదారిపై ధ ర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల గిరిజన నాయకుడు సిద్దార్థ్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం నిర్మల్ జిల్లా ఖానాపూర్ కేంద్రానికి మంజూరు చేసిన ఇం టిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతానికి తరలించ డం తీవ్ర అన్యాయమని వారు ఖండించారు. సుమారు 200 కోట్లతో నిర్మించనున్న ఈ పాఠశాలను ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతానికి తరలించడం ఖానాపూర్ నియోజకవర్గ విద్యార్థుల భ విష్యత్తుతో చెలగాట మాడట మేనన్నారు. ఖానాపూర్,కడెం, పెంబి, దస్తురాబాద్ మండలా ల విద్యార్థులకు విద్యాపరంగా



ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి, ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలోనే రెసిడెన్షియల్ స్కూ ల్ నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో నాయకులు పూస శ్రీ రాం, కమ్మల స్వామి, జాడి నర్సయ్య, మోహన్ నాయక్, దేవరాజు, పల్లె సత్యం, రఫిక్, బోర్లకుంట నాగేష్, ఇస్లావత్ గంగన్న, ఇన్ ఇండియా ఇంటి గ్రేటెడ్ స్కూల్ కోసం రాజేశ్వర్ గౌడ్, మైదాం రమేష్‌తో పాటు బిఆర్ఎస్, బీజేపీ మండల నా యకులు తదితరులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ

**విగ్రహాన్ని ఆవిష్కరించిన గాయిద్ పల్లి మాజీ ఎంపీటీసీ రాథోడ్ రాందాస్**

**నిర్మల్, ,జనవరి 23, (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లాలోని మామడ మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని గాయిద్ పల్లి మాజీ ఎంపిటిసి రాథోడ్ రాందాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్, జిల్లా ఉపాధ్యక్షులు ఈ పురుషోత్తం, బి ఎస్ ఐ జిల్లా అధ్యక్షులు కొంతం మురళీధర్, ఏ వై ఎస్ మామడ మండల అధ్యక్షులు దేవుళ్ళ మధు, మామడ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అలుగునూరి నరేందర్, చిలుక సుధాకర్, కప్పకంటి సురేష్, తలారి రాజేశ్వర్, తలారి బండన్న, గ్రామ సర్పంచు, మాజీ సర్పంచులు నల్ల లింగారెడ్డి, బాపయ్య, రత్నయ్య, మోతే రాజన్న, వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘాల నాయకులు గ్రామ ప్రజలు



మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరికి తెలియపరచాలని అన్నారు. ప్రజలందరూ అంబేద్కర్ జాడలను నడవాలని తెలిపారు.

# రూ 2 (రెండు) లక్షలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ సీనియర్ అసిస్టెంట్

**బజర్ హత్నూర్ తాసిల్దార్ కా ర్యాలయ ఉద్యోగి పై ఏసీబీ కే సు**

**సాదా బైనమా రిజిస్ట్రేషన్ కు లంచం డిమాండ్ చేసిన అధికా రి**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 23, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా బజార్ హ హత్నూర్ తహసిల్దార్ కార్యా లయం లో పనిచేస్తున్న సీనియ ర్ అసిస్టెంట్ విద్యాసాగర్ రెడ్డి రూ 2 లక్షల లంచం తీసుకుం టూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా చిక్కారు. ఓ రైతు నుండి రూ 2 లక్షలు లంచం తీసుకుంటున్న సమయంలో ఆయనను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ అధికా రులు తెలిపిన వివరాల ప్రకా రం ఫిర్యాదు దారుడైన ఓ రైతు నుంచి లంచం తీసుకుంటున్న సమయంలో విద్యాసాగర్ రెడ్డి ని పట్టుకున్నారు. మండలం లోని బాలాన్ పూర్ శివారు ప రిధిలోని సర్వే నంబర్ 11/ఎ లో ఉన్న 8.35 ఎకరాల భూమి కి సంబంధించిన రిజిస్ట్రేషన్ ఫై ల్ ను ప్రాసెస్ చేసి ఫార్వర్డ్ చే యడానికి ఆ ఉద్యోగి రూ 2 లక్షలు లంచం డిమాండ్ చేసి నట్లు ఏసీబీ అధికారులు వెల్ల డించారు. ఈ మేరకు ఆ రైతు ఏసిబి అధికారులను సంప్ర దించారు. దీంతో శుక్రవారం తన కార్యాలయంలో వల ప న్ని ఆ రైతు నుంచి లంచం తీ సుకుంటూ ఉండగా రెడ్ హ్యాం డెడ్ గా పట్టుకొని ఆ రెండు లక్షల నగదును నిందితుడు వద్ద నుంచి స్వాధీనం చేసుకు న్నట్లు అధికారులు తెలిపారు. అధికారిక విధులను సరిగా ని ర్వహించకుండా అక్రమ లాభం



పొందాలని ఉద్దేశంతో నిందితుడు దురుద్దేశపూర్వకంగా వ్యవ హరించినట్లు ప్రాథమిక విచార ణలు తేలిందని ఏసీబీ అధికా రులు పేర్కొన్నారు. ఈ కేసులో నిందితుడి విద్యాసాగర్ రెడ్డి ని అరెస్టు చేసి కరీంనగర్ ఎస్పి ఈ అండ్ ఏసీబీ ప్రత్యేక న్యాయ స్థానం ముందు హాజరు పరిచి నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తులో కొనసాగు తుందన్నారు. ఎవరైనా ప్రభు త్వ ఉద్యోగులు, ప్రభుత్వ ఉ ద్యోగి లంచం డిమాండ్ చేసిన ట్లయితే ప్రజలు వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫి ర్యాదు చేయాలని, అధికారు లు సూచించారు. లేదా చరవా ణి నెంబర్ 9440446106 కు సం ప్రదించాలన్నారు. ఫిర్యా దుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఏసి బి అధికారులు స్పష్టం చేశారు.



# గ్రామ అభివృద్ధియే లక్ష్యం: వీధి దీపాలు ఏర్పాటు చేసిన సర్పంచ్ వినేష్

**నేరడిగొండ, జనవరి 23:( ప్రజా జ్యోతి):** మండలంలోని బోరిగాం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని గ్రామ సర్పంచ్ రాథోడ్ వినేష్ అన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం గ్రామంలోని పలు వీధుల్లో కొత్తగా వీధి దీపాలను ఏర్పాటు చేశారు. గత కొద్ది రోజులుగా కొన్ని వీధుల్లో లైట్లు లేకపోవడంతో ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గమనించిన సర్పంచ్ వెంటనే స్పందించి చర్యలు చేపట్టారు. స్వయంగా పర్యవేక్షిస్తూ విద్యుత్ స్తంభాలకు స్ట్రీట్ లైట్లను అమర్చించారు. ఈ సందర్భంగా వినేష్ మాట్లాడుతూ, గ్రామస్తుల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వీధి దీపాలతో పాటు మురికి కాల్వల శుభ్రత, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. సమస్యను గుర్తించి తక్షణమే పరిష్కరించినందుకు గ్రామ ప్రజలు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## చామనపల్లిలో నూతనంగ వారసంత ప్రారంభం

**లక్ష్మణ చాంద, జనవరి 23 (ప్రజా జ్యోతి):** మండలంలోని చామనపల్లి గ్రామంలో వసంత పంచమిని పురస్కరించుకొని గ్రామంలో నూతనంగ వారసంతను శుక్రవారం రోజున గ్రామ సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్ ప్రారంభించారు. గ్రామస్తులతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు ఈ వార సంతను సద్వినియోగ పరచు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారెడ్డి, గ్రామ వీడీసీ సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా వసంత పంచమి వేడుకలు





పిల్లలకు అక్షరాభ్యాసం చేయించిన వేద పండితుడు గాడిచర్ల గౌతమ్ శాస్త్రి

**నిర్మల్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని విజ్ఞాన్ స్కూల్ ఆధ్వర్యంలో మొదటిసారి వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేద పండితులు గాడిచర్ల గౌతమ్ శాస్త్రి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజ అనంతరం పిల్లల చేత అక్షరాభ్యాసశీ చేయించారు. గౌతమ్ శాస్త్రి వసంత పంచమి విశిష్టత గురించి తెలియపరుస్తూ వసంత పంచమి మాఘ శుద్ధ పంచమి నాడు జరుపబడును. దీనిని శ్రీ పంచమి అని, మదన పంచమి అని కూడా అంటారు. మాఘశుద్ధ పంచమి సరస్వతీదేవి జన్మించిన రోజు.ఈ పండుగ యావత్ భారతదేశంలో విశేషముగా జరుపుకుంటారు. ఈ రోజు సరస్వతి దేవికి పూజ చేయవలెను. రతీ మన్మథులను పూజించి మహోత్సవ మొనరించవలెనని, దానములు చేయవలెనని, దీని వలన మాధవుడు (వసంతుడు) సంతోషించునని నిర్ణయామృతకారుడు తెలిపెను. అందువలన దీనిని వసంతోత్సవము అని కూడా అంటారు. మాఘ శుద్ధ పంచమి నాడు వసంత ఋతువు ప్రారంభమగును. ఈనాడు విష్ణువును పూజింపవలెను. చైత్ర శుద్ధ పంచమి నాడు వలెనే బ్రాహ్మణులకు సంతర్పణ చేయవలెను అని వ్రత చూడామణిలో పేర్కొనబడినది. సరస్వతీదేవిని మాఘపంచమినాడు శ్రీపంచమి పేరిట ఆరాధిస్తారు. సర్వవిద్యలకూ ఆధారం వాగ్దేవే కనుక చిన్నపెద్ద తేడాల్లేకుండా పుస్తకాలు, కలాలు అమ్మవారి దగ్గర పెట్టి ఈ రోజున ఆరాధిస్తారు. సంగీత నృత్యసాహిత్యాలకు కూడా ఈ దేవీ యే మూలం కనుక ఈ తల్లిని నృత్యకేళీవిలాసాలతో స్తుతిస్తారు. ఈ శ్రీపంచమినే వసంత పంచమి అని, మదన పంచమి అని అంటారు. ఈ తల్లిని జ్ఞానప్రాప్తి కోసం ఆరాధించమని బ్రహ్మవైవర్తపురాణం చెప్తోంది. ఈ శ్రీపంచమినాడు సరస్వతిని ఆరాధించే విధివిధానాలను నారదునకు శ్రీమన్నారాయణుడు వివరించినట్లు దేవీ భాగవతం చెప్తోంది.మాఘమాసం శిశిరఋతువులో వసంతుని స్వాగతచిహ్నముగా ఈ పంచమిని భావిస్తారు. ఋతురాజు వసంతుడు కనుక వసంతుని, ప్రేమను కలిగించేవాడు మదనుడు కనుక మదనుణ్ణి, అనురాగ వల్లి అయిన రతీదేవిని ఆరాధన చేయటం కూడా శ్రీపంచమినాడే కనబడుతుంది. వీరి ముగ్గురిని పూజించడం వల్ల వ్యక్తుల మధ్య ప్రేమాభిమానాలు కలుగుతాయి. దానివల్ల జ్ఞాన ప్రవాహాలు ఏర్పడుతాయి. అమ్మ దగ్గర అక్షరాభ్యాసం చేయస్తే పిల్లలు జ్ఞాన రాశులు అవుతారు. సరస్వతి ఆరాధన వల్ల వాక్శుద్ధి కలుగుతుంది. అమ్మ కరుణతో సద్బుద్ధినీ పొందుతారు. మేధ, ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తుల స్వరూపమే శారదాదేవి. అందుకే ఈ దేవిని శివానుజ అని పిలుస్తారు. శరన్నవరాత్రులల్లో మూలా నక్షత్రం రోజున సరస్వతీ రూపంలో దుర్గాదేవిని ఆరాధించినప్పటికీ మాఘమాసంలో పంచమి తిథినాట సరస్వతీదేవికి ప్రత్యేక ఆరాధనలు విశేష పూజలు చేస్తారు.చంద్రికా చంద్రవదనా తీవ్రా మహాభద్రా మహాబలా భోగదా భారతీ భామా గోవిందా గోమతీ శివా అని ప్రతిరోజూగాని, పంచమినాడు సప్తమి తిథులలో కాని, సరస్వతీ జన్మనక్షత్రం రోజు గాని పూజించిన వారికి ఆ తల్లి కరుణాకటాక్షాలు పుష్కలంగా లభిస్తాయి.అహింసకు అధినాయిక సరస్వతిదేవి. సరః అంటే కాంతి. కాంతినిచ్చేది కనుక సరస్వతి అయింది. అజ్ఞాన తిమిరాంధకారాన్ని దూరం చేసి విజ్ఞాన కాంతికిరణ పుంజాన్ని వెదజల్లే దేవత సరస్వతీ.ఈ అహింసామూర్తి తెల్లని పద్మములో ఆసీనురాలై వీణ, పుస్తకం, జపమాల, అభయ ముద్రలను ధరించి ఉంటుంది. అహింసామూర్తి కనుకనే ఈ తల్లి చేతిలో ఎటువంటి ఆయుధాలు ఉండవు. జ్ఞానకాంతిని పొందినవారికి ఆయుధాల అవసరం ఏమీ వుండదు కదా. ఈ తల్లిని తెల్లని పూవులతోను,శ్వేత వస్త్రాలతోను, శ్రీగంధముతోను, అలంకరిస్తారు. పచ్చని వస్త్రాలను లేక తెల్లని వస్త్రాలను ధరించి తెల్లని పూలతో అర్చనాదులు చేసి క్షీరాన్నాన్ని, నేతితోకూడిన వంటలను, నారికేళము, అరటిపండ్లను చెరకును నివేదన చేస్తారు. ఆ తల్లి చల్లని చూపులలో అపార విజ్ఞాన రాశిని పొందవచ్చు.వాగేశ్వరీ, మహాసరస్వతి, సిద్ధసరస్వతి, నీలసరస్వతి, ధారణ సరస్వతి, పరాసరస్వతి, బాలాసరస్వతి ఇలా అనేక నామాలున్నప్పటికీ 'సామాంపాతు సరస్వతీ అని పూజించే వారు ఆ తల్లికి ఎక్కువ ప్రేమపాత్రలావుతారు అని అన్నారు. సరస్వతీ దేవిని ఆవాహనాది షోడశోపచారాలతో పూజించి సర్వవేళలా సర్వావ స్థలయందు నాతోనే ఉండుమని ప్రార్థిస్తారు. వ్యాసవాల్మీకాదులు కూడా ఈ తల్లి అనుగ్రహంతోనే వేదవిభజన చేయడం, పురాణాలు, గ్రంథాలు, కావ్యాలు రచించడం జరిగిందంటారు. పూర్వం అశ్వలాయనుడు, ఆదిశంకరాచార్యులు కూడా ఈ తల్లిని ఆరాధించారు అని తెలియపరచారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ,కరస్పాండెంట్ రాకేష్, డైరెక్టర్ సంతోష్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు రాజ్యాంగం కల్పించిన గొప్పవరం

**బాధ్యతగా వినియోగించుకోవాలి**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 23, (ప్రజా జ్యోతి):** ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియో గించుకోవాలని, అది భారత రాజ్యాంగం మనకు కల్పించిన గొప్ప హక్కుఅని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం స్థానిక తెలంగాణ సాంఘిక సం క్షేమ గురుకుల పాఠశాల, కళాశాల లో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజ రై జాతీయ ఓటర్ల దినోత్సవ ప్ర త్యేక పోస్టర్లను ఆవిష్కరించా రు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడు తూ ప్రజాస్వామ్యంలో ఓటు వ జ్రాయుధం వంటిదని, అర్హులై న ప్రతి ఒక్కరూ ఓటరుగా న మోదు కావడంతో పాటు, ఎ న్నికల సమయంలో తమ హ క్కును వినియోగించుకోవాలని సూచించారు. "మై ఇండియా - మై ఓట్" (వీఎ ×అఎఖు - వీఎ ఎశీవ) అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఓ టు ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరి కీ తెలియజేయాలని, వంద శా తం పోలింగ్ జరిగేలా చూడ టం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా వి ద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది చేత "ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగిం చుకునేలా కృషి చేస్తాం" అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్య క్రమంలో స్థానిక సంస్థల అదన పు కలెక్టర్, ఇన్చార్జి జిల్లా వి ద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ప్రిన్సిపాల్ లలిత కుమారి, ఉ పాధ్యాయినీ, ఉపాధ్యాయు లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి

**కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 23, (ప్రజా జ్యోతి) :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కిం ద నమోదైన కేసుల విచారణ ను వేగవంతం చేసి, బాధితుల కు త్వరితగతిన న్యాయం, పరి హారం అందేలా చూడాలని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా అధికా రులను ఆదేశించారు. శుక్ర వారం కలెక్టరేట్ సమావేశ మం దిరంలో షెడ్యూల్డ్ కులాల అభి వృద్ధి శాఖ ఆధ్వర్యంలో 'జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ' సమావేశాన్ని జిల్లా కలె క్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో నమోదైన ఎ స్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పు రోగతిని సమీక్షిస్తు, కేసులు న మోదైన వెంటనే దర్యాప్తు ప్రక్రి యను వేగవంతం చేయాలని, సకాలంలో ఛార్జిషీట్లు దాఖలు చేయాలని పోలీసు అధికారుల కు సూచించారు. అట్రాసిటీ కే సుల్లో బాధితులకు ప్రభుత్వం నుండి అందాల్సిన పరిహారా న్ని ఎటువంటి జాప్యం లేకుం డా, వెంటనే వారి ఖాతాల్లో జ మ అయ్యేలా చర్యలు తీసుకో వాలని సంబంధిత అధికారుల ను ఆదేశించారు. బాధితులకు రక్షణ కల్పిస్తూ, వారికి భరోసా కల్పించడంలో అధికారులు బా ధ్యతగా వ్యవహరించాలని పే ర్కొన్నారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ పోలీ సు శాఖ పరంగా అట్రాసిటీ కే సుల్లో తీసుకుంటున్న చర్యల ను వివరించారు. కేసుల విచా రణలో జాప్యం లేకుండా చూ స్తున్నామని, బాధితులకు న్యా యం జరిగేలా కట్టుబడి ఉన్నా మని తెలిపారు. ఈ సమా వే శంలో అదనపు కలెక్టర్ శ్యామ లాదేవి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నీలాదేవి, జిల్లా షె డ్యూల్డ్ కులాల అభివృద్ధి అధి కారి సునీత కుమారి, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, ఆర్డీఓ స్రవంతి, విజిలెన్స్ మా నిటరింగ్ కమిటీ సభ్యులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వార్డులు ,రిజర్వేషన్ లు, ఓటర్ల లెక్క తేలింది ...ఎన్నికల తేది మిగిలింది

మంచిర్యాల కార్పొరేషన్ లో మొదటి సారి జరుగుతున్న ఎన్నికల్లో ...




**మంచిర్యాల, 23, జనవరి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణలో త్వరలో జరగనున్న మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం, అలాగే ఎన్నికల సంఘం తమ దృష్టిని పూర్తిస్థాయిలో కేంద్రీకరించి అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. ఈ నెలాఖరులోనె ఎన్నికల నోటిఫికేషన్లు జారీ చేసి ఫిబ్రవరి 14 న ఎన్నికల నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయినట్లు వార్తలు వస్తున్నాయి. ఏది ఏమైనా మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు త్వరలోనే జరగనున్నట్లు స్పష్టం అవుతుంది. అందుకుగాను అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో పాటు, ప్రతిపక్ష పార్టీ అయినా బిజెపి ,బిఆర్ఎస్, బిఎస్పి ఇతర రాజకీయ పార్టీల తో పాటు బిసి సంఘాలు కూడా ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. వార్డుల విభజన, వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ కూడా పూర్తి అయింది. ఇక ఎన్నికలు నిర్వహించడమే తరువాయి. ఈ ఎన్నికల్లో ఎక్కువ శాతం మహిళలకు కూడా అవకాశం రావడంతో పురుషులతో పాటు మహిళలు కూడా సంబరం తో ఎన్నికలకు " సై" అంటున్నారు.

**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 60 వార్డుల పూర్తి వివరాలు**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లోని 60 డివిజన్ వార్డుల పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 1 వార్డులో మొత్తం ఓటర్లు 3036 కాగా, ఇందులో పురుషులు 1489, మహిళలు 1547, కాగా ఇతరులు ఎవరు లేరు. ఇక 2వ వార్డ్ లో 2469 లో పురుషులు, 1178, మహిళలు 1290, ఇతరులు 1, ఇక 3 వ వార్డులో 3434 లో పురుషులు 1820, మహిళలు 1614, ఇక 4 వ వార్డులో 3016 లో పురుషులు 1565, మహిళలు 1451, ఇక 5 వార్డులో 3102 లో పురుషులు 1601, మహిళలు 1501, ఇక 6 వార్డులో 3212 లో పురుషులు1638, మహిళలు 1574 ఇతరులు ఎవరు లేరు. ఇక 7 వార్డులో ఓటర్లు 3016 కాగా పురుషులు 1576, మహిళలు 1460, ఇక 8 వార్డులో 3344 లో పురుషులు 1698, మహిళలు 1643, ఇక 9 వ వార్డు లో 3052 లో పురుషులు 1498, మహిళలు 1549, ఇక 10 వార్డులో 2091 లో 1033, మహిళలు 1058, ఇక 11వ వార్డులో 2704 కాగా పురుషులు 1355 మహిళలు 1349, ఇక 12వ వార్డులో 2968లో పురుషులు 1465, మహిళలు 1502 కాగా ఒకరు ఇతరులు ఉన్నారు. 13వ వార్డులో 2636 లో పురుషులు 1280, మహిళలు 1356, ఇక 14వ వార్డులో 2987 లో పురుషులు 1484, మహిళలు 1503 ఉన్నారు. 15వ వార్డులో 2665 లో పురుషులు, 1281 మహిళలు 1384, ఇక 16వ వార్డులో 2835 లో పురుషులు 1397, మహిళలు 1438, ఇక 17వ వార్డులో 3306 లో పురుషులు 1606, మహిళలు 1700, ఇక 18 వార్డులో 2482 లో పురుషులు 1232, మహిళలు 1250 ఓటర్లు గ ఉన్నారు . ఇక 19 వార్డులో 2444 లో పురుషులు 1174, మహిళలు 1270, ఇక 20 వార్డులో 3287 లో పురుషులు 1623 మహిళలు 1663, ఇతరులు ఒకరు ఉన్నారు. 21వ వార్డులో 2789 లో పురుషులు 1359 మహిళలు 1430, ఇక 22వ వార్డులో 2674 లో పురుషులు 1309 మహిళలు 1365, ఇక 23వ వార్డులో 2974 లో పురుషులు 1454, మహిళలు 1519, ఇతరులు 2 ఉన్నారు. ఇక 24వ వార్డులో 3860 లో పురుషులు 1907, మహిళలు 1953, ఇక 25వ వార్డులో 3519 లో పురుషులు 1809, మహిళలు 1710, ఇక 26వ వార్డు 2990 లో పురుషులు 1464, మహిళలు 1526, ఇక 27వ వార్డులో 3176 లో పురుషులు 1561, మహిళలు 1614 కాగా ఒకరు ఇతరులు ఉన్నారు. ఇక 28వ వార్డులో 2569 లో పురుషులు 1252, మహిళలు 1315, ఇద్దరు ఇతరులు ఉన్నారు. ఇక 29వ వార్డులో 3262 లో పురుషులు 1642, మహిళలు 1620, ఇక 30వ వార్డులో 2861 లో పురుషులు 1482, మహిళలు 1379, ఇక 31 వ వార్డులో 2706 లో పురుషులు 1327, మహిళలు 1379, ఇక 32 వ వార్డు 2899 ఓటర్ లలో లో పురుషులు 1447, మహిళలు 1452 మంది ఉన్నారు. ఇక 33 వ వార్డు 3826 లో 1432 పురుషులు, 1394 మహిళలు ఉన్నారు. 34వ వార్డు 3340 లో పురుషులు 1768, మహిళలు 1572 ఉన్నారు. 35వ వార్డు 2860 లో పురుషులు 1504, మహిళలు 1356, ఇక 36 వార్డు 2134 లో 1031 మంది పురుషులు, 1102 మహిళలు, ఒకరు ఇతరులు ఉన్నారు. 37 వార్డులో 3429 లో 1707 పురుషులు, 1722 మహిళలు ఉన్నారు. 38వ వార్డులో 3616 లో 1858 పురుషులు 1758 మహిళలు, 39 వ వార్డులో 3180 లో 1621 పురుషులు, 1559 మహిళలు, 40 వార్డులో 3005 లో 1496 పురుషులు, 1509 మహిళలు, 41 వా వార్డులో 2864 లో 1410 పురుషులు, 1454 మహిళలు ఉన్నారు. ఇక 42 వార్డు 2538 లో 1283 పురుషులు, 1255 మహిళలు, 43 వ వార్డులో 2589 లో 1258 పురుషులు,1331 మహిళలు, 44వ వార్డులో 2489 లో 1236 పురుషులు, 1253 మహిళలు ఓటర్లు ఉన్నారు. ఇక 45 వార్డులో 2587 లో 1304 పురుషులు, 1283 మహిళలు, ఇక 46 వార్డులో 2539 లో 1246 పురుషులు, 1292 మహిళలు ఉన్నారు. 47 వార్డులో 3324 లో 1617 పురుషులు, 1707 మహిళలు, ఇక 48వ వార్డులో 3409 లో 1774 పురుషులు, 1634 మహిళలు ఒకరు ఉన్నారు. ఇక 49 వార్డులో 3829 లో 1913 పురుషులు, 1916 మహిళలు ఉన్నారు . ఇక 50 వార్డులో 3599 లో పురుషులు 1808, మహిళలు 1791, ఇక 51 వ వార్డులో 3005 లో 1448 పురుషులు, 1557 మహిళలు ఉన్నారు. 52వ వార్డులో 4047 లో 2062 పురుషులు, 1985 మహిళలు ఉన్నారు. 53 వ వార్డులో 3290 లో 1596 పురుషులు, 1694 మహిళలు ఉన్నారు. 54 వ వార్డులో 3336 లో 1647 పురుషులు, 1689 మహిళలు ఉన్నారు. 55 వ వార్డులో 2981 లో 1412 పురుషులు, 1567 మహిళలు, ఇతరులు ఇద్దరు ఉన్నారు. 56 వ వార్డులో 3275 లో 1602 పురుషులు , 1671 మహిళలు, ఇద్దరు ఇతరులు ఉన్నారు. 57వ వార్డులో 3373 లో 1641 పురుషులు, 1732 మహిళలు, ఇక 58వ వార్డులో 3031 లో 1514 పురుషులు , 1516 మహిళలు, ఇతరులు ఒకరు ఓటర్లు గా ఉన్నారు. ఇక 59వ వార్డులో 3360 లో పురుషులు 1641, మహిళలు 1719 ఉండగా, 60 వార్డులో 3541 ఓటర్లు ఉండగా 1811 మంది పురుషులు, 1730 మహిళలు ఓటర్లు గా ఉన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో మొత్తం ఓటర్ల సంఖ్య 1 లక్ష 81 వేల 778 కాగా , ఇందులో 90 వేల 646 మంది పురుష ఓటర్లు , 91 వేల 111 మంది మహిళల ఓటర్లతో పాటు 21 మంది ఇతర ఓటర్లు ఉన్నారని అధికారులు అధికారికంగా ప్రకటించారు.



## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమీషనర్ గా జీ.అన్వేష్ పదవి బాద్యతల స్వీకరణ

**మంచిర్యాల, 23, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా జీ.అన్వేష్ శుక్రవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో పదవి బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కే.సంపత్ కుమార్‌ను బదిలీ చేసి ఈయన స్థానంలో వేములవాడ మున్సిపాలిటీ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జీ.అన్వేష్‌ను మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. పదవి బాధ్యతలను స్వీకరించైనా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ జీ.అన్వేష్‌కు మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్, కరుణాకర్, సానిటరీ ఇన్స్పెక్టర్ వైకుంఠం, రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి,సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు.

## నైని బ్లాక్ టెండర్లన్నింటిపై విచారణ జరిపించాలి

**మంచిర్యాల, 23, జనవరి ( ప్రజా జ్యోతి ):** నైని బ్లాక్ ఒకటే కాకుండా ఈమధ్య గత 3 సంవత్సరాల కాలంగా జరిగిన టెండర్లన్నింటిపై విచారణ జరిపించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. పాలకుల జోక్యంతో సింగరేణి అప్రతిష్ట పాలవుతున్నదని అలాగే కొందరు అధికారులు రాజకీయ జోక్యానికి లొంగిపోవడం వలన సింగరేణి అప్రతిష్టపాలవుతుందని.శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే న్యూటెక్ గని పై ఫిట్ సెక్రటరీ పెరిక సదానందం అధ్యక్షతన "కార్మికులతో ముచ్చట" కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈనెల మందమర్రిలో జరిగిన 17వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేసిన కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో ప్రభుత్వాలు మారిన యూనియన్లు మారిన సింగరేణి సంస్థ పరిస్థితి గాని కార్మికుల సమస్యలు గాని మారడం లేదని విమర్శించారు. ఇప్పటికే ఓబి కంపెనీలలో పలు అవకతవకలు జరుగుతున్నాయని కార్మిక సంఘాలు మొత్తుకుంటున్నా పట్టించుకోకపోవడం వలన అవినీతి పెరిగిపోవడంతో ఓ.బి కంపెనీల టెండర్లు రద్దు చేసే స్థాయికి చేరిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేయబోతున్న లేబర్ కోడ్ల వలన బొగ్గు రంగం లోని కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నదని, వేజ్ బోర్డుకు ప్రమాదం జరుగుతుందని, సీఎంపిఎఫ్ కూడా తగ్గే అవకాశం లేకపోలేదని తెలిపారు. అందుకని అన్ని కార్మిక సంఘాలు కలిసి ఫిబ్రవరి 12న లేబర్ కోడులను వ్యతిరేకిస్తూ చేస్తున్న సమ్మెలో సింగరేణి కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులకు తెలిపారు. సిఐటియు గత కొంతకాలంగా సొంతింటి కలపై అవగాహన కల్పిస్తూ చేస్తున్న పోరాటాన్ని గమనించిన పోలు.సంపత్, నునేటి.శ్రీనివాస్ లు యూనియన్ స్వంతింటి కల పోరాటంలో మేము సైతం అంటూ చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్, బోడకుంట శంకర్, శ్రీపతి బానేస్, వెంకట్ రెడ్డి, జోర్క వెంకటేష్ అల్వాల అభిలాష్, శెట్టిపల్లి తిరుపతి, అశోక్ మరియు కార్మికులు అయిన వెంట ఉన్నారు.



# కమీషనర్ల బదిలీల వెనుక హస్తం ఎవరిది?

**మంచిర్యాలరూరల్ జనవరి23(ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణం మున్సిపల్ కార్పొరేషన్‌గా అవతరించి ఏడాది పూర్తవక ముందే ముగ్గురు కమీషనర్లు బదిలీ కావడం ప్రజల్లో అనేక అనుమానాలకు తావిస్తోంది.ఇది పరిపాలనా అవసరమా? లేక రాజకీయ జోక్య ఫలితమా?అన్న ప్రశ్నలు ఇప్పుడు మంచిర్యాల నగరంలో చర్చనీయాంశంగా మారాయి.మొదటగా మారుతీ ప్రసాద్,అనంతరం శివాజీ, తాజాగా కె.సంపత్ కుమార్ బదిలీ కావడంతో ప్రజలు ముక్కున వేలేసుకునే పరిస్థితి నెలకొంది.సాధారణంగా ఒక కొత్తగా ఏర్పడిన కార్పొరేషన్‌లో పరిపాలనా స్థిరత్వం అత్యంత కీలకం. అలాంటిది కమీషనర్లు వరుసగా మారిపోతుండటం పాలనా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అధికారుల బదిలీ పరిపాలనా నిర్ణయమా? రాజకీయ ఒత్తిడా?ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు సహజ ప్రక్రియే అయినప్పటికీ,ఇంత తక్కువ వ్యవధిలో వరుసగా కమీషనర్లు మారడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అభివృద్ధి పనుల్లో కఠిన నిర్ణయాలు తీసుకోవడమే కొంతమందికి నచ్చకపోయిందా? అక్రమాలపై ప్రశ్నలు లేవనెత్తినందుకే అధికారులు బదిలీ అవుతున్నారా?అనే సందేహాలు ప్రజల్లో నెలకొన్నాయి. నష్టపోతున్నది ఎవరు?ఈ బదిలీల వల్ల నష్టపోతున్నది ఒక్క అధికార యంత్రాంగం కాదు నష్టపోతున్నది మంచిర్యాల ప్రజలే.రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ప్రతి కొత్త కమీషనర్‌కు పరిస్థితులు అర్థం చేసుకునేలోపే బదిలీ జరిగిపోతుండటం వల్ల




అభివృద్ధి ఫైళ్లు అటకెక్కిపోతున్నాయి అని ప్రజలు భావిస్తున్నారు.

### ఎన్ని రోజులు ఉంటారో తెలియని పరిస్థితి

ప్రస్తుతం వచ్చే కొత్త కమీషనర్ ఎన్ని రోజులు పదవిలో ఉంటారో కూడా చెప్పలేని పరిస్థితి నెలకొంది. "ఇది కార్పొరేషన్ కార్యాలయమా? లేక బదిలీ ట్రాన్సిట్ సెంటరా?" అంటూ ప్రజలు వ్యంగ్యంగా ప్రశ్నిస్తున్నారు. రాజకీయ నిపుణులు కూడా ఇది పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం స్పందించాల్సిన సమయం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌ను రాజకీయ ప్రయోగశాలగా మార్చకుండా,ఎదరిపాలనకు స్థిరత్వం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.కమీషనర్లకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చి,అభివృద్ధి పనులు నిర్బంధాలు లేకుండా జరిగేలా చర్యలు తీసుకోకపోతే, ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉంది.

# మంచిర్యాల గర్మిళ్ల శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుక

**పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం**

**మంచిర్యాల, 23, జనవరి ( ప్రజా జ్యోతి ):** వసంత పంచమిని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా కేంద్రం లోని ఓవర్ బ్రిడ్జి గర్మిల్ల లో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ మంచిర్యాల పాఠశాలలో శుక్రవారం ఘనంగా వసంత పంచమి వేడుకలో భాగంగా పిల్లలకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ను నిర్వహించారు. ఆలయ పురోహితుల అధ్వర్యంలో సరస్వతి పూజ చేసి, అనంతరం సామూహిక అక్షరభ్యాసంను చేశారు. ఈ కార్యక్రమలో తల్లిదండ్రులు కూడా పాల్గొని తమ పిల్లలతో కలిసి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్మిళ్ళ శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రధాన ఆచార్యణి రజని మాట్లాడుతూ, విద్యా భారతి ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రముఖ విద్యా సంస్థలు శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలు అని, ఇవి విలువలతో కూడిన విద్య, భారతీయ సంస్కృతి , వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యత ఇస్తాయన్నారు .తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లతో పాటు దేశవ్యాప్తంగా వీటి శాఖలు ఉన్నాయని, సాధారణ తక్కువ రుసుముతో నాణ్యమైన విద్యను అందించే పాటశాలలు శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలు అన్నారు . ఇందులో ఒఅల్గొన్నా పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ, శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సామూహిక అక్షరబ్యాస కార్యక్రమంలో పాల్గోనడం తమాకు ,తమ పిల్లలకు సంతోషంగా ఉందని, విద్యార్థుల చదువు పట్ల శ్రద్ద కనబరుస్తున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ యాజమాన్యానికి ధన్యవాదాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇతర ఉపాధ్యాయులు, పాటశాల ప్రభంధ కారిని సబ్యులు కూడా పాల్గోన్నారు.





# సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా వెంకన్న

**జన్నారం,జనవరి23(ప్రజాజ్యోతి):** ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు మండల సర్పంచుల ఫోరం నూతన కమిటీని శుక్రవారం రోజున ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం తెలిపారు. సర్పంచుల పురం మండల అధ్యక్షుడిగా టీజీ పల్లె సర్పంచ్ కుదిరి వెంకన్న,ప్రధాన కార్యదర్శి గా కొత్తపేట సర్పంచ్ పవార్ దినేష్ కుమార్, ఉపాధ్యక్షులుగా భూఖ్య నిర్మల రవీందర్ ,బోడ శంకర్, పంజాల సురేష్ గౌడ్, కార్యదర్శులుగా రామటెంకి రాజేష్, మెస్రం రాజకుమార్, సామల విజయలక్ష్మి లక్ష్మీరాజం, కోశాధికారిగా గుగ్లావత్ శంకర్, ముఖ్య సలహాదారులుగా జక్కు సుష్మ భూమేష్, లాకావత్ సక్రు నాయక్ ,అజ్మీర కళావతి నందు నాయక్, బొంతల నాగమణి మల్లేష్, కొత్తపల్లి వనిత శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సహాయ సహకారాలతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు నూతి రామయ్య, గుగ్లావత్ సంగీత రవి నాయక్, తొడసం రజిత రాంపాల్, మురిమడుగుల కళావతి రాజన్న, కుర్ర భాగ్యలక్ష్మి పోచన్న, అల్లం మాధవి రవి, తాళ్లపల్లి విజయ లచ్చన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్, పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్,పట్టణ అధ్యక్షుడు దుమల్ల రమేష్, మామిడిపెల్లి ఇందయ్య, పాత బాలరాజు, అబ్దుల్ ముజ్జు, పాల్గొన్నారు

# వివేకానంద పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**జన్నారం,జనవరి23(ప్రజాజ్యోతి):** వసంత పంచమి సందర్భంగా జన్నారం మండలం కలమడుగు వివేకానంద పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. వేధ పండితులు కాకేరి రాజనరెంద్ర శర్మ అధ్వర్యంలో సరస్వతి పూజ చేసి, అనంతరం సామూహిక అక్షరభ్యాసం చేశారు. తల్లిదండ్రులు, తమ పిల్లలతో కలిసి పూజలో పాల్గొన్నారు. పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ వివేకానంద పాఠశాలలో సామూహిక అక్షరబ్యాస కార్యక్రమంలో పాల్గోనడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల చదువు పట్ల శ్రద్ద కనబరుస్తున్న యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సతీశ్‌గౌడ్, ఇంచార్జీలు తిరుపతి, మహేశ్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కేంద్రం ప్రభుత్వం చేయబోయే ప్రజా వ్యతిరేక పథకాలను దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విమర్శిస్తుంది

- మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ రెడ్డి
- మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నిరసన

**మంచిర్యాల, 23, జనవరి ( ప్రజా జ్యోతి ):** కేంద్రం ప్రభుత్వం చేయబోయే ప్రజా వ్యతిరేక పథకాలను దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విమర్శిస్తుందని మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ రెడ్డి అన్నారు . మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దు చేసినందుకు నిరసనగా చెన్నూరు నియోజకవర్గం కోటపల్లి మండలంలో బొబ్బరి చిలుక, గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నిరసన పెద్ద ఎత్తున శుక్రవారం నిరసన తెలిపారు .ఈ నిరసన కార్యక్రమాల్లో డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు ఉపాధినీ కల్పించె ఉద్దేశంతో 2004 లో చట్టం తెచ్చి సంవత్సరంలో 100 రోజులు పనులు కల్పించి గ్రామీణ భారతాన్ని పేదరికం నుంచి కాపాడిన చట్టాన్ని ఇప్పుడున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం వీబీ - జి రామ్ జి పథకాన్ని తీసుకువచ్చి కేంద్రం నిధులను తగ్గించి, కేంద్ర అధీనంలో పూర్తిగా ఉంచుకుని రాష్ట్రాల ప్రాధాన్యత తగ్గించి నిధులకు భారీగా గండి కొట్టి తూ.. తూ.. మంత్రంగా పనులను చేయించటానికి కొత్తపథకం తీస్కువచారని విమర్శించారు.



దీనివల్ల రాబోయే రోజుల్లో గ్రామాలలో ప్రభుత్వ ఆస్తులకు, గ్రామీణ కార్మికులకు ఉపాధి పొందటం కష్టంగా మారనుంది, అందువల్ల కొత్త చట్టాన్ని రద్దు చేయాలనీ ప్రతి గ్రామపంచాయతీలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26 న చెన్నూరు, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాలలో తీర్మానాలను చేయనున్నామన్నారు . ఈ కార్యక్రమంలో చెన్నూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మహేష్ తివారి ప్రసాద్, బబ్బేర చేలుక సర్పంచ్ మూల ప్రదీప్ రెడ్డి, దేవులవాడ గ్రామ సర్పంచ్ దుర్గం సమ్మక్క, రెండు గ్రామ పంచాయతీల వార్డు మెంబర్లు ప్రజలు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం

**మంచిర్యాల, 23, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల లోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం ను శుక్రవారం నిర్వహించారు. ఈ ఆలయంలో సరస్వతి దేవి విగ్రహం ప్రతిష్ఠించి ఉన్నందున చాలామంది పిల్లలకు అక్షరాభ్యాసం చేయడానికి ఆలయ ప్రాంగణంలో విరివిగా అక్షరాభ్యాస కార్యక్రమాలను జరుపుతుంటారు. నేడు వసంత పంచమి సందర్భంగా ఆలయ అర్చకులు డోనోజు నిరంజన్ ఆచారి నిర్వహణలో సామూహిక పిల్లల అక్షరాభ్యాసం చేశారు .ఈ కార్యక్రమంలో పిల్లల తల్లితండ్రులు కూడా పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో చాలామంది రావాలని ఈ టెంపులు డెవలప్మెంట్ కోసం విశ్వబ్రాహ్మలంతా పట్టించుకోని డెవలప్మెంట్ చేయాలని కోరుతున్నట్లు వేదాస్ జిల్లా ప్రెసిడెంట్ మియాపురం వీరాచారి తెలిపారు. ఆలయ ప్రాధాన్యతను గమనించి అందరు కూడా వారి పిల్లలకు ఎవరైతే అక్షరాభ్యాసం కొరకు ఈ ఆలయానికి వచ్చి సరస్వతి విగ్రహం ముందు అక్షరాభ్యాసం చేయించుకున్నట్ల



యితే వారి పిల్లలు ఫ్యూచర్లో భవిష్యత్తులో పెద్ద విద్యావంతులు కాగలరని కోరుతున్నామన్నారు . ఈ కార్యక్రమంలో వేదాస్ జిల్లా అధ్యక్షులుమియాపురం వీరాచారి , సిరికొండ సురేందర్ , మియాపురం రమేష్ ఆలయ అర్చకులు దోనోజు, ప్రకాష్, విశ్వబ్రాహ్మణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

# జాతీయ రైఫిల్ విజేత మోరే నాతియల్ ను ఘనంగా సన్మానించిన ఐఎన్టీయూసీ యూనియన్ నాయకులు

**మంచిర్యాల, 23, జనవరి ( ప్రజా జ్యోతి ):** జాతీయ రైఫిల్ విజేత మోరే నాతియల్ కు శుక్రవారం ప్రోత్సాహమందించి ఘనంగా ఐఎన్టీయూసీ యూనియన్ నాయకులు సన్మానించారు. సెక్రటరీ జనరల్ ఐఎన్టీయూసీ, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్. బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు, గోవాలో ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి ఎయిర్ గన్ మరియు పిస్టల్2025 పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించిన మంచిర్యాల జిల్లా, సిసిసి కార్నర్, శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన మోరే నాతియల్ ను ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు అద్వర్యం లో ఐఎన్టీయూసీ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన మోరే సత్యనారాయణ -పద్మ ల కుమారుడైన మోరే నాతియల్ జాతీయ స్థాయిలో విజయం సాధించి, భారతదేశ షూటర్ క్రీడాకారుడిగా అంతర్జాతీయ పోటీలకు ఎంపిక కావడం అత్యంత గర్వకారణమని తెలిపారు. థాయిలాండ్, బ్యాంకాక్‌లో జరగనున్న ఇంటర్నేషనల్ షూటింగ్ పోటీలలో పాల్గొననున్న నాతియల్ యువతకు ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఐఎన్టీయూసీ కేంద్ర నాయకులు, బెల్లంపల్లి రీజియన్ ఇన్‌చార్జి కాంపల్లి సమ్మయ్య, శ్రీరాంపూర్ యూనియన్ కార్యాలయంలో మోరే నాతియల్ కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు కలవేణి శ్యామ్, భీమ్ రవి, ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, తెలంగాణ ఎయిర్ గన్ అసోసియేషన్ సెక్రటరీ భువనేశ్వరి , స్టేట్ సెక్రటరీ శైలేందర్ సంతోష్ రాథోడ్ లు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

**జన్నారం,జనవరి23(ప్రజాజ్యోతి):** గ్రామాల అభివృద్ధికి కంకణబద్ధలై పనిచేయాలని ఉత్తమ పంచాయతీలుగా తీర్చిదిద్దే బాధ్యతను గెలుపొందిన సర్పంచులు స్వీకరించాలని ప్రసాద్ నేత ఆకాంక్షించారు. శుక్రవారం రోజున జన్నారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలను పేరం శ్రీనివాస్, వాసాల నరేష్ లను ఎస్ సి టి సంస్థ చైర్మన్ సాయిని ప్రసాద్ నేత, సర్పంచుల పురం మాజీ మండల అధ్యక్షుడు జాడి గంగాధర్ లు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచుల ఫోరం సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. జన్నారం మండలం అన్ని గ్రామాలలో అభివృద్ధి పథంలో నడిపే విధంగా ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట మాజీ సర్పంచ్ ప్రేమ్ సింగ్ , మాజీ డైరెక్టర్ గట్టు మహేష్ సీనియర్ నాయకులు జూనుగురు మల్లయ్య వార్డు సభ్యులు సాయి పాల్గొన్నారు.

# అర్చకుల పట్ల ఈవోల, అధికారుల వైఖరి మారాలి:

**గూడెం గుట్ట అర్చకుల డిమాండ్**



**దండేపల్లి,జనవరి 23(ప్రజాజ్యోతి):** కొండగట్టు అంజన్న ఆలయ ఈవో తీరును నిరసిస్తూ అర్చకులు చేపట్టిన ఆందోళనకు గూడెం గుట్ట అర్చకులు మద్దతు తెలుపుతూ ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. ఆలయ పద్ధతులు, సంప్రదాయాలను కాపాడే అర్చకుల పట్ల ఈవోలు మరియు అధికారులు అమర్యాదగా ప్రవర్తించడం సరికాదని, వెంటనే తమ తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ఆలయ నిర్వహణలో అర్చకుల సలహాలను పరిగణనలోకి తీసుకోకుండా, ఏకపక్షంగా వ్యవహరించడం వల్ల క్షేత్రాల వద్ద అశాంతి నెలకొంటోందని పేర్కొన్నారు. కొండగట్టు అర్చకులకు జరుగుతున్న అన్యాయాన్ని ఖండిస్తూ, అధికారులు దిగివచ్చి సమస్యను పరిష్కరించే వరకు తమ మద్దతు కొనసాగుతుందని గూడెం అర్చకులు తెలిపారు.

# క్షయ నివారణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు.

**జన్నారం,జనవరి23(ప్రజాజ్యోతి):** క్షయ నివారణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని దేవుని గూడ సర్పంచ్ రామటెంకి రాజేష్ అన్నారు. మంచిర్యాల జిల్లా టీబి ప్రోగ్రాం అధికారి, డిప్యూటీ డిఎంహెచ్వో ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఉమాశ్రీ ,డాక్టర్ లక్ష్మి ల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున మండలంలోని దేవుని గూడ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో 92 మందికి ఎక్స్రేలు,15 మందికి థెమెడ పరీక్షలు నిర్వహించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి.ఎస్ సురేష్, ఎక్స్ రే టెక్నీషియన్ అజయ్,ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి విశ్వ శ్రీ తదితరులు పాల్గొన్నారు

# అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య 18వ జాతీయ సమావేశంలో పాల్గొన్న మంచిర్యాల జిల్లా టీఎన్జీవో నాయకులు

**మంచిర్యాల, 23, జనవరి ( ప్రజా జ్యోతి ):** అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య 18వ జాతీయ సమావేశంలో పాల్గొన్న మంచిర్యాల జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు గడియారం శ్రీహరి, కార్యదర్శి భూముల రామ్మోహన్ , రాష్ట్ర కార్యదర్శి పొన్న మల్లయ్య పాల్గొన్నారు . అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య 18 వ జాతీయ సమావేశం ను శు క్రవారం షిర్డీ లో జాతీయ అధ్యక్షులు సుబాస్ లంబా, శ్రీకుమార్ ల అధ్యక్షతన జరిగింది. దీనికి తెలంగాణ రాష్ట్రం నుంచి అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ముజీబ్ హుస్సేని, జాతీయ కార్యవర్గ సభ్యులు ముత్యాల సత్యనారాయణ గౌడ్, కస్తూరి వెంకటేశ్వర్లు టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి



పొన్న మల్లయ్యలు పాల్గొన్నారు. ఈ జాతీయ సమావేశంలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పెన్షన్ విధానం సి పి ఎస్ తొలగించి పాత పెన్షన్ ఓ పి ఎస్ ను అమలు చేయాలని , ఉద్యోగుల ఐటి పరిధి 10 లక్షల నుంచి 15 లక్షల వరకు ఎటువంటి ఆంక్షలు లేకుండా పెంచాలని ఏకగ్రీవ తీర్మానాలు చేసినట్లు మంచిర్యాల జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు గడియారం శ్రీహరి తెలిపారు .

# మున్సిపల్ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించనున్న బహుజన్ సమాజ్ పార్టీ

**మంచిర్యాల, 23, జనవరి ( ప్రజా జ్యోతి ):** ఝరాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ కీలక పాత్ర పోషించనున్నదని బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పి ) మంచిర్యాల జిల్లా , జగిత్యాల జిల్లా జోన్ ఇంచార్జి కాదాసి రవీందర్ ధీమా వ్యక్తం చేశారు . మంచిర్యాల జిల్లా కేంద్రం లోని చార్వక చారిట్రబుల్ ట్రస్ట్ ప్రాంగణంలో శుక్రవారం పత్రిక సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ , మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి, క్యాతన్ పల్లి, చెన్నూర్, లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ, మరియు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కు జరుగు మున్సిపల్ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని, అణచివేయబడ్డ వర్గాల అభివృద్ధి, అధికారాన్ని అందించడమే బహుజన్ సమాజ్ పార్టీ లక్ష్యమన్నారు . బిసి ,ఎస్సి, ఎస్టి, మైనారిటీ లకు అలాగే బహుజన వాదులకు బహుజన్ సమాజ్ పార్టీ ద్వారాలు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయన్నారు . సామాజిక స్పృహ, కలిగిన, నిరుద్యోగ యువతి యువకులు విద్యావంతులు బహుజన వాదులందరూ



మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేసి ఏనుగు(బి ఎస్ పి )జెండా ఎగిరేయాలని, ప్రజా సేవ చేయాలనే సంకల్పం ఉన్న బహుజన వాదులందరూ బి.ఎస్.పి ఏనుగు గుర్తుపై పోటీ చేయాలన్నారు. ఈ సమావేశం లో బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా ఇంచార్జి దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్.నస్పూర్ మండలం ఇంచార్జి వేముల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్‌లో జిల్లా కలెక్టర్‌కు ప్రజా సంఘాల సన్మానం

**ఆసిఫాబాద్, జనవరి 23 (ప్రజా జ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ గా గత రెండు సంవత్సరాలుగా జిల్లాలో బాధ్యతలు నిర్వర్తించిన తరువాత, బదిలీకి వెళ్ళే సందర్భంలో శు క్రవారం జిలా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా సన్మానించబడ్డారు. ప్రజా సంఘాల నాయకులు కలెక్టర్ సేవలను ప్రశంసిస్తూ, జిల్లాలో విద్య మరియు వైద్య రంగాల్లో ప్రజల సంక్షేమం కోసం చేసిన విశేష కృషిని గుర్తించారు. సన్మాన కార్యక్రమంలో కేవీపీయెస్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు: కార్తీక్, దినకర్, నిఖిల్, టికానంద్ పాల్గొన్నారు. వారు కలెక్టర్ కి భవిష్యత్తులో విజయాలు సాధించాలని మరియు మంచి జీవితం కోసం శుభాకాంక్షలు తెలిపారు.



# ఓటరు ప్రతిజ్ఞతో ప్రజల్లో ఓటు హక్కు పట్ల అవగాహన పెంపు

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 23 ప్రజా జ్యోతి:** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఖమన పంచాయతీ పరిధిలో సర్పంచ్ సునీత, ఉప సర్పంచ్ లావు, పంచాయతీ కార్యదర్శి పోషం ఆధ్వర్యంలో ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి పోషం మాట్లాడుతూ, భారత దేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అని, అందులో అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఓటు హక్కు పట్ల అవగాహన పెంచడం, ప్రజాస్వామ్యంలో తమ పాత్రను గుర్తు చేసుకోవడం ప్రధాన ఉద్దేశ్యంగా ఉంది. పంచాయతీ అధికారులు, స్థానికులు మద్దతుతో కార్యక్రమం ఘనంగా ముగిసింది.





# ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి జనవరి 23 ప్రజా జ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల హెచ్ విభాగ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించే క్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. నిబద్ధతతో, క్రమశిక్షణతో పని చేయాలని, విధులకు ఆలస్యంగా వచ్చే ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

# నృత్య పోటీలలో కోల్ ఇండియా స్థాయిలో బంగారు పతకం పొందిన నీలాల శ్రీనివాస్ కు సన్మానం

**మంచిర్యాల, 23, జనవరి ( ప్రజా జ్యోతి ):** నృత్య పోటీలలో కోల్ ఇండియా స్థాయిలో బంగారు పతకం పొందిన శ్రీరాంపూర్ ఏరియ ఎస్ఆర్పి-3 ఉద్యోగిని నీలాల శ్రీనివాస్ ను గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య గని వద్ద శు క్రవారం ఘనంగా సన్మానించారు .ఈ గని వద్ద గేటు మీటింగ్ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ, నీలాల శ్రీనివాస్ లాంటి ఉద్యోగులు ఎందరో సింగరేణి యందు క్రీడలలో, నాట్య ప్రదర్శనలో, సింగరేణి ఘన కీర్తిని ఎలుగెత్తి చాటే నాటికలు ప్రదర్శించడంలో ఎంతో ప్రతిభ కలిగిన ఉద్యోగులు ఉన్నారని తెలిపారు . వారందరికీ యాజమాన్యం తగిన ప్రోత్సాహం కనుక ఇచ్చినట్లయితే సింగరేణి సంస్థ పతాకను జాతీయ అంతర్జాతీయ, లెవల్లో తీసుకుపోయి మనకు పేరు తెచ్చే విధంగా ఉంటుందని అందువల్ల ఇలాంటి వారిని యాజమాన్యం ప్రోత్సహించాలని కోరారు . ఈ కార్యక్రమంలో ముస్కే సమ్మయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పిట్ సెక్రెటరీ మురళి చౌదరి, కాంట్రాక్ట్ కార్మిక సంఘం బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోచ్ ఖాన్, సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజ్ కుమార్, పిట్ ఉపాధ్యక్షులు తౌటం మల్లేష్, పిట్ సహాయ కార్యదర్శి అంబాల రవి, షిఫ్ట్ సెక్రటరీలు రాచర్ల రవీందర్, బట్టారి శ్రీకాంత్, ఆడెపు సురేష్, రామ్మైన్ కి సుధాకర్, మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ, గుడి కమిటీ, టెంపుల్ కమిటీ ఇతర నాయకులు కాసిపేట విక్కీ, మైనింగ్ ఇంచార్జ్ క్రాంతి కుమార్, కుమారస్వామి, కారుకూరి నగేష్, కంది శ్రీనివాస్, సూర్య కిరణ్, భోగి గోపి, కే. సారయ్య. వై సంపత్ కుమార్, రమేష్, బోయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 23, జనవరి ( ప్రజా జ్యోతి ):** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్.టి.సి., విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశంను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని, మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలు, పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, రహదారులపై కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కూరగాయల వ్యాపారులు రహదారులపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి తగు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. రహదారులపై వాహనాల వేగాని నియంత్రించేందుకు ఏర్పాట్లు చేయాలని, ప్రతి మండల, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారి లైసెన్సులు రద్దు చేయాలని, వారి వివరాలు, పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు. రహదారులపై సంచరించే పశువులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోశాలకు తరలించాలని తెలిపారు. అంతర్గత రహదారులలో కల్వర్టుల దగ్గర సూచికలు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో కుక్కల బెడదను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటుఎ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. డి.సి.పి. ఎ.భాస్కర్ మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల నివారణను 20 శాతం మేర తగ్గించేలా లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, జిల్లాలో 30 హాట్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, నగర పరిధిలో వాహనాల వేగ నియంత్రణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

# శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఖచ్చితంగా అమలు చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 23, జనవరి ( ప్రజా జ్యోతి ):** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికారులకు అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని శిక్షణలో నేర్చుకున్న అంశాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రత్యేక ఎన్నికల అధికారి శంకర్ తో కలిసి శుక్రవారం ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, ఎన్నికల ప్రక్రియ నామినేషన్ దశ నుండి ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, రిటర్నింగ్ అధికారుల హ్యాండ్‌బుక్ ప్రకారం పారదర్శకంగా, నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలన్నారు. శిక్షణలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పరిపాలనా వ్యవస్థ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ సిబ్బంది నియామకం, విధులు, ఎన్నికల సామగ్రి లభ్యత, పంపిణీ, ఎన్నికల నోటిఫికేషన్ జారీ, ఓటరు జాబితా ప్రదర్శన, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ, ఎన్నికల గుర్తుల కేటాయింపు, ప్రచార కాల పరిమితులు, పోలింగ్ ఏర్పాట్లు, పోలింగ్ రోజు విధులు, బ్యాలెట్ బాక్సుల మూసివేత, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన, ఎన్నికల ఖర్చుల పరిశీలనపై సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో పోస్టల్ బ్యాలెట్లు, ఫారంఎ, ఫారంబి, కుల ధృవీకరణ పత్రాలు, డిపాజిట్ రాయితీలు, అభ్యర్థులు సమర్పించవలసిన ఒరిజినల్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలని, నామినేషన్‌కు సంబంధించిన లోపాలు, తిరస్కరణలుఎన్నికల నిబంధనల ప్రకారం స్పష్టంగా చేపట్టాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ కోసం సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించాలని, హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లతో సమన్వయం పాటిస్తూ చెక్‌లిస్ట్‌ను తప్పనిసరిగా అనుసరించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు విధులు, బ్యాలెట్ పేపర్లు, ఎన్నికల గుర్తుల కేటాయింపు, అభ్యర్థులు ఫారంఎ, ఫారంబి, ఒరిజినల్ పత్రాలు సమర్పించాల్సిన అంశాలపై వివరించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా శిక్షణ అందించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల నిర్వహణ సమయంలో సైతం సంబంధిత శాఖల పనులు యథావిధిగా కొనసాగుతాయన్నారు.



# గంగాపూర్ జాతరలో భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ కె హరిత**

**రబ్బెన జనవరి 23 ప్రజా జ్యోతి :** జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలో జరగనున్న బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. శుక్రవారం గంగాపూర్ గ్రామాన్ని సందర్శించి జాతర మహోత్సవాల ఏర్పాట్లపై దేవాలయ శాఖ అధికారులు గ్రామపంచాయతీ సర్పంచ్ ఇతర అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా త్రాగునీరు. పారిశుద్ధ్య. వాహనాల పార్కింగ్. దుకాణాల సముదాయాలు. భారీ గేట్ల ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జాతరలో ప్రముఖుల సందర్శన. అత్యవసర సేవల నిమిత్తం అంబులెన్స్ ఇతర పూర్తి ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చరిత్రను దేవాదాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమ్మతిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కోసం ఇసుకను అనుమతించాలి.

**జన్నారం,జనవరి23(ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం గోదావరి నుండి ఇసుకను అనుమతించాలని కోరుతూ శుక్రవారం రోజున మండల ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్పిడిఓ రామ్మోహన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇసుక అందక నిర్మాణ పనులు ఆగిపోతున్నాయని, ఇందిరమ్మ ఇల్లా లబ్ధిదారులు నిర్మాణ పనులు ఆగిపోవడంతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని కావున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇసుక అనుమతించాలని కోరారు. వినతిపత్రం అందచేసిన వారిలో మండల ట్రాక్టర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కే ఏ నరసింహులు, మండల అధ్యక్షుడు మామిడి విజయ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సయ్యద్ బషరత్, మండల ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు



# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలి

**ఉపాధి హామీ నిధుల కోత కూలీల పొట్టకొట్టడమే**

**కార్మికులు ఐక్యమై ఉద్యమాలు చేపట్టాలి : సీఐటీయూ పిలుపు**

**జిల్లా కేంద్రంలో సీఐటీయూ కార్మిక సన్నాహక సదస్సు**

**సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. త్రివేణి**



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 23 ప్రజా జ్యోతి:** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. త్రివేణి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మిక సన్నాహక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పనిదినాన్ని 8 గంటల నుంచి 12 గంటలకు పెంచడం ఫ్యాక్టరీ యజమానులకు అనుకూలంగా చట్టాలను మార్చడమేనని విమర్శించారు. కనీస వేతనాల అమలుకు హామీ లేకుండా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కార్మికులను తొలగించే హక్కును కంపెనీ యజమానులకు కల్పించడం పూర్తిగా కార్మిక వ్యతిరేకమని పేర్కొన్నారు. రైతులు ఐక్యంగా ఉద్యమించి నల్ల చట్టాలను రద్దు చేయించుకున్నట్లే కార్మికులు కూడా సంఘటితమై ఈ కొత్త చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచి వీబీజీరాంజీ పథకం పేరుతో కేంద్ర ప్రభుత్వం నిధులను 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గించిందని, మిగిలిన 40 శాతం రాష్ట్రాలపై భారం మోపడం కూలీలకు తీవ్ర నష్టం కలిగించేదేనని అన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి, నిధులు తగ్గించడం ద్వారా గ్రామీణ కూలీలను మళ్లీ భూస్వాములపై ఆధారపడే పరిస్థితికి నెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పేద కూలీల పక్షాన నిరసనలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జె. రాజేందర్, జిల్లా సహాయ కార్యదర్శి వెలిశాల కృష్ణమాచారి, జిల్లా ఉపాధ్యక్షులు పద్మ, శ్రీకాంత్, జిల్లా కమిటీ సభ్యులు మాయ, మాట్ల రాజు, తోట సమ్మయ్య, జ్యోతి, సునీత, మల్లీశ్వరి, నగేష్ తదితరులు పాల్గొన్నారు

# కెరమెరిలో ప్రభుత్వ గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

**సీఐటీయూ మండల కన్వీనర్ కుటికెల ఆనంద్ రావు**



**కెరమెరి జనవరి 23 ప్రజా జ్యోతి:** కెరమెరి మండల కేంద్రంలో ప్రభుత్వ గ్రంథాలయం లేకపోవడంతో నిరుద్యోగ యువత, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఐటీయూ మండల కన్వీనర్ కుటికెల ఆనంద్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం సరైన లైబ్రరీ సౌకర్యం లేదని ఆయన తెలిపారు. ప్రస్తుతం చిన్న గదిలో లైబ్రరీ ఉన్నప్పటికీ, అందులో అవసరమైన పుస్తకాలు, స్టడీ మెటీరియల్ లేకపోవడంతో విద్యార్థులు జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉన్నత చదువులు చదివే విద్యార్థులు, ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువతకు అనుకూలంగా కెరమెరి మండల కేంద్రంలో ప్రభుత్వ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి, వసతులతో కూడిన రీడింగ్ రూమ్‌తో పాటు అన్ని రకాల స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక యువత కూడా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతున్నారని ఆయన పేర్కొన్నారు

## జిల్లా పద్మశాలి సేవా సమాజం భవనాన్ని ప్రారంభించిన మంచిర్యాల ఎమ్మెల్యే

**మంచిర్యాల, 23, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల నియోజకవర్గం లో ని మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని ఉషోదయ హై స్కూల్ వద్ద నూతనంగా నిర్మించిన మంచిర్యాల జిల్లా పద్మశాలి సేవ సమాజం భవనాన్ని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు శుక్రవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, ఈ భవనాన్ని ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి చేస్తానని తెలిపారు . అనంతరం పద్మశాలి సేవా సమాజం సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా పద్మశాలి సభ్యులు, మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఇండియన్ రెడ్ క్రాస్ స్ సొసైటీ సహకారంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

**మంచిర్యాల, 23, జనవరి ( ప్రజా జ్యోతి ):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రీ సూర్యనారాయణ సేవా సమితి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల సంయుక్తంగా ఇండియన్ రెడ్ క్రాస్ స్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్‌నరేందర్ రెడ్డి, అధ్యక్షులుగా, ముఖ్యఅతిథిగా మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, అతిథులు జి శ్రీనివాసరావు ఆర్డిఓ మంచిర్యాల్, ఇండియన్ రెడ్ క్రాస్ స్ సొసైటీ డిస్ట్రిక్ జనరల్ సెక్రెటరీ చందూరి మహేందర్ జిల్లా రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు శ్రీ కాసర్ల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. అలాగే సూర్యనారాయణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కుర్మాచలం మనోజ్, కళాశాల ఎన్.ఎస్.ఎస్, పి ఓ లు ఎన్.సి.సి, కేర్ టేకర్, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థినీ విద్యార్థులు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. 25 మంది రక్త దాతలు ఇందులో పాల్గొని స్వచ్ఛందంగా రక్త దానం చేశారు.



# శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతరకు అజ్మీర శ్యామ్ నాయక్ ఆహ్వానం

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 23 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని గంగాపూర్ గ్రామపంచాయతీలో ఈ నెల 31వ తేదీ నుంచి జరగనున్న శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము జాతరలో పాల్గొనాలని, దేవాలయ కమిటీ కార్యనిర్వహణ అధికారి గర్రెపల్లి వేణు గోపాల్ గుప్త, కమిటీ సభ్యులు ఆసిఫాబాద్‌లోని అజ్మీర శ్యామ్ నాయక్ గారి క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రిక అందించారు. దేవాదాయ కార్యనిర్వహణాధికారి మరియు కమిటీ సభ్యులు జాతర నిర్వహణకు చేపడుతున్న ఏర్పాట్ల గురించి శ్యామ్ నాయక్ గారికి వివరించారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వహణ కమిటీ సభ్యులు లెండుగురే జయరాం, మొర్లే తులసిరామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ నిజాం, విజయ్ ఉప్రే, వెంకటేశ్వర రెడ్డి, కార్యకర్తలు మోహన్ పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం కేంద్ర ,రాష్ట్ర అధ్యక్షులను కలిసిన బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా కన్వీనర్



**మంచిర్యాల, 23, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల పట్టణం లో మంచిర్యాల పద్మశాలి సేవా సంఘము ఆధ్వర్యంలో పద్మశాలి ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి వచ్చిన పద్మశాలి సంఘం కేంద్ర రాష్ట్ర అధ్యక్షులైన కందికట్ల స్వామి , కమర్తకు మురళి , రామ్ చందర్ లను శుక్రవారం బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఒడ్డేపల్లి మనోహర్ కలిశారు . రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు మద్దత్తు కోసం వారిని మర్యాద పూర్వకంగా కలిశారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏఎంసీ నూతన పాలకులకు సన్మానం

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 23 ప్రజా జ్యోతి:** పట్టణంలోని బ్రహ్మంగారి ఆలయ ఆవరణలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ ఇరుకుల్ల మంగ, డైరెక్టర్ వైరగారే మారుతి పటేల్‌లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సంఘం నాయకులు భాస్కరా చారి, తూమోజు సురేష్ చారి, బట్టుపల్లి అశోక్, వెంకటయ్య, నల్గొండ తిరుపతి, కస్తూరి రమేష్, బట్టుపల్లి రమేష్, చిలుకూరి మహేష్, కస్తూరి నిఖిల్ తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన పాలకులకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సంఘం నాయకులు ఏఎంసీ చైర్మన్ మరియు డైరెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి పదవీకాలంలో రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యవసాయ మార్కెట్ వ్యవస్థను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. రైతులకు న్యాయం జరిగే విధంగా పారదర్శకమైన పాలన అందించాలని ఆకాంక్షించారు. సన్మాన గ్రహీతలు ఇరుకుల్ల మంగ, వైరగారే మారుతి పటేల్‌లు తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి అన్ని వర్గాల సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు.

# రాబోయే గంగాపూర్, బాళేశ్వర స్వామి జాతరల పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**ఆసిఫాబాద్, జనవరి 23 (ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నితిక పంత్ , జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ... ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేయరాదని, పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది నిరంతరం గస్తీ కాస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, డయల్ 100 కాల్స్ కి త్వరతగతిన స్పందించాలని అన్నారు. రాబోయే గంగాపూర్ జాతర, బాళేశ్వర స్వామి జాతరల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయాలని సూచించారు. అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం, బెట్టింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార



సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏర్పాటు చేసిన "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా ప్రజలకు రోడ్డు ప్రమాదాల గురించి మరింత అవగాహనా కల్గించాలి. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ , కాగజ్ నగర్ డిఎస్పీ వాహిదుద్దీన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రవీందర్ మరియు జిల్లాలోని సిఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి రిటైర్డ్ అధికారులకు పిఆర్పి చెల్లింపుకు ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి

**మంచిర్యాల,23, జనవరి ( ప్రజా జ్యోతి):** ఎట్టకేలకు సింగరేణి మాజీ విశ్రాంత అధికారులకు 2007-08 నుంచి 2013-14 వరకు ఎగ్జిక్యూటివ్‌లకు ఇచ్చే పిఆర్పి ని చెల్లించడానికి సింగరేణి సంస్థ ఉత్తర్వులను జారీ చేసింది. తెలంగాణ హైకోర్టు తీర్పు ద్వారా అమలు చేశారు. తెలంగాణ హైకోర్టులో ఎ. బుచ్చిప్రసాద్, 341 మంది ఇతర రిటైర్డ్ అధికారులు నామినీలు దాఖలు చేసిన రిట్ పిటిషన్ నెం.1170/ 2022 పై 2007-08 నుంచి 2013-14 వరకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మాజీ ఎగ్జిక్యూటివ్‌లకు పిఆర్పి (పనితీరు సంబంధిత వేతనం) చెల్లించాలని గౌరవ హైకోర్టు న్యాయమూర్తి పుల్లా కార్తీక్ 2, ఫిబ్రవరి,2024న తీర్పు ఇచ్చారు. అలాగే చెల్లింపులను ఆమోదించాల ని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించారు.ఒక సంవత్సరం గడిచిపోయి అనేక విజ్ఞప్తులు వచ్చినప్పటికీ ప్రభుత్వం కోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడంతో, రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్‌లు గౌరవనీయులైన హైకోర్టు న్యాయమూర్తి పుల్లా కార్తీక్ ముందు కోర్టు ధిక్కార పిటిషన్‌లు దాఖలు చేశారు. పిటిషన్‌లను విన్న తర్వాత, కోర్టు ఆదేశాలను నిర్ణీత సమయంలోగా పాటించాలని ఆదేశించింది. తెలంగాణ ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి, ఇంధనం, వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించింది. ఈ సమయంలో, తెలంగాణ ప్రభుత్వం 2007-08 నుంచి 2013-14 వరకు సింగరేణి సంస్థ మాజీ ఎగ్జిక్యూటివ్‌లకు పిఆర్పి ని విడుదల చేయడానికి పరిమితం చేయబడిన సింగరేణి కాలరీస్ కంపెనీ చైర్మన్ అండ్ ఎం. డి. కి 27, అక్టోబర్,2025 న అనుమతి ఇచ్చింది. ఈ మేరకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు సర్క్యులర్‌ను విడుదల చేసి, పి ఆర్ పి ఈనెల 29న చెల్లింపులు జరుగుతాయని కోర్టుకు తెలిపారు. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా గురువారం గౌరవనీయులైన తెలంగాణ హైకోర్టుకు 2007-08 నుంచి 2013-14 వరకు కోర్టు కేసు అలాగే పెండింగ్‌లో ఉన్న పి ఆర్ పి చెల్లింపుల నేపథ్యం ప్రకారం..గత 50 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న సింగరేణి కాలరీస్ ఎగ్జిక్యూటివ్‌లు, నాన్ ఎగ్జిక్యూటివ్‌లు కోల్ ఇండియా లిమిటెడ్‌కు అనుగుణంగా పే స్కేల్స్, ఇతర ప్రయోజనాల పరిధిలోకి వస్తున్నందున కోల్ ఇండియాలో ఉన్నట్లుగానే సింగరేణి లోని ఎగ్జిక్యూటివ్‌లకు 1, జనవరి, 2007 నుంచి కొత్త పే స్కేల్స్ అమలు చేశారు. కోల్ ఇండియా, ఇతర సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ యూనిట్ లలో మార్గదర్శకాలను ఖరారు చేయడంలో ఆలస్యం కారణంగా, కోల్ ఇండియా లిమిటెడ్ ద్వారా 2014 లో పెర్ఫార్మెన్స్ రేటెడ్ పే సర్క్యులర్ ను జారీ చేశారు. 2007-08 ఆర్థిక సంవత్సరం నుంచి అమలులోకి వచ్చింది. అన్ని కోల్ ఇండియా లిమిటెడ్ లో మాజీ ఎగ్జిక్యూటివ్‌లకు బకాయిలను చెల్లించారు. అప్పటి , 2007-08 నుంచి కోల్ ఇండియా లిమిటెడ్ ప్రకారం పి ఆర్ పి చెల్లించడానికి మేనేజ్‌మెంట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సింగరేణి మాజీ ఎగ్జిక్యూటివ్‌లు సింగరేణి బోర్డు అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని రేటింగ్‌లను ఆమోదించింది. అలాగే 2007-08 నుంచి పి ఆర్ పి చెల్లింపులను ఆమోదించడానికి తెలంగాణ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. అప్పటి నుంచి పి ఆర్ పి మొత్తాలను సింగరేణి ఖాతాల పుస్తకాలలో ఉంచారు. తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక భారం లేదు.తెలియని కారణాల వల్ల అప్పటి తెలంగాణ ప్రభుత్వం 2014-15,2015-16 ఆర్థిక సంవత్సరానికి రేటింగ్‌లను ఆమోదించింది, 2007-08 నుండి 2013-14 వరకు పి ఆర్ పి రేటింగ్‌లను 2017 సంవత్సరంలో వదిలివేసింది.





## భీమారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, వార్డు సభ్యులు

**మంచిర్యాల, 23, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా భీమారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పి.ఎచ్ సి) కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మరియు వార్డు సభ్యులు శుక్రవారం సందర్శించారు.ఈ ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను, మందుల నిల్వలను, సిబ్బంది హాజరును స్వయంగా వారు పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతులు,సదుపాయాలు, బెడ్స్, సిబ్బంది కొరత ఉందని డాక్టర్ వారి దృష్టికి తీసుకెల్లగా ఈ విషయాన్ని త్వరగా మంత్రి వివేక్ వెంకట స్వామి దృష్టికి తీసుకువెళ్తామని, అన్ని సదుపాయాలు ఉండేవిధంగా ఆరోగ్య కేంద్రాన్ని ప్రజలకు అందించే విధంగా ప్రయత్నం చేస్తామని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తెలిపారు . రోగులకు మెరుగైన చికిత్స అందించాలని స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను వారు కోరారు. అలాగే అక్కడి క్రీడా మైదానాన్ని పరిశీలించి త్వరలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే సి ఎం కప్ ను ఈ గ్రౌండ్ లోనే జరిగేవిధంగా సన్నాహాలు, సూచనలు చేశారు . ఈ కార్యక్రమంలో అలకాటి తిరుపతి, కోట రవి, ఐతే నరేష్, పుసాల కిరణ్య కుమార్, బైర్నేని ప్రసాద్, తైనేని రవి, సాయి గౌడ్, రంజిత్ రెడ్డి , సంపత్, మహేశ్, నీశాంత్, విజయ్, సమ్మయ్య, రమేష్, బాణేష్. యూత్ కాంగ్రెస్ నాయకులు, అరకాల రమేష్, ఆవిడపు రవితేజ, సంధన వేణి అజయ్ లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కుమారుడిని డీసీసీ అధ్యక్షురాలు పరామర్శ

**కేరమేరి జనవరి 23 ప్రజా జ్యోతి:** కెరమెరి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రాపర్తి తిరుపతి గుణ సుందరి దంపతుల కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ నేపథ్యంలో, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం ఇచ్చారు. కుమారున్ని కోల్పోయిన తల్లిదండ్రుల బాధను చూసి ఆత్రం సుగుణ భావోద్వేగానికి లోనయ్యారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యుల నుండి తెలుసుకున్న ఆమె, "తల్లిదండ్రులను ఆదుకునే ఉద్దేశ్యంతో ఉన్న కుమారుడు ఈ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరం. సంతోష్ మృతి తీరని లోటు" అని తెలిపారు. ఆమె, తల్లిదండ్రులు, కుటుంబం ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ మద్దతులో ఉంటుందని చెప్పారు. పరామర్శ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోగర్ల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆత్రం తిరుపతి, రాథోడ్ సుదర్శన్, పేందూరు రాజేశ్వర్, మందాడే విశ్వనాథ్, మహమ్మద్, ప్రకాష్, కోవ ఇందిరా, పొర్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం సందర్శన:కలెక్టర్

**ఆసిఫాబాద్, జనవరి 23 (ప్రజాజ్యోతి):** రెబ్బెన మండలం గంగాపూర్ శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి జాతరని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ హరిత ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ వెంకటేశం చారి దంపతులు,ఆలయ ఛైర్మెన్ జయరామ్ మాజీ జడ్పీటీసీ సభ్యులు పల్లె ప్రకాష్ రావు, మాజీ ఎంపిటిసి సభ్యులు కోవూరి శ్రీనివాస్ కలెక్టర్ని సన్మానించారు. కలెక్టర్ ఆలయ పరిసరాలను పరిశీలించి జాతర సమీపిస్తున్నందున ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు అని ఈఓని అదేశించారు. ఈ కార్యక్రమం



లో ఉపసర్పంచ్ ఇస్తారి, గుర్లే రాంచంధర్, సంతోష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానప్రదాయిని చదువుల తల్లి సరస్వతి దేవి చల్లని చూపులు విద్యార్థులపై ఉండాలి

**ఆసిఫాబాద్, జనవరి 23 (ప్రజాజ్యోతి):** కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని సాయి విద్యాలయం ఎస్వి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో వసంత పంచమి పండుగను నిర్వహించారు ఈ సందర్భంగా వేద పండితులు జంగమాచార్యులు సిర్పూర్ మఠం గురవయ్య జ్ఞాన సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు గావించి, వేదమంత్రాల మధ్య కుంకుమ పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. జ్ఞానప్రదాయిని చదువుల తల్లి సరస్వతి దేవి చల్లని చూపులు విద్యార్థులు అందరిపై ఉండాలని , విద్యా ప్రయాణంలో విద్యను అభ్యసించి ఉన్నత చదువులు చదివి కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తేవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దీకొండ విజయ కుమారి , మండల సీనియర్ బిఆరెస్ నాయకులు మన్యం పద్మ , ఎమ్మెస్ బీఈడీ కాలేజ్ అధ్యాపకురాలు ఏడువాక సుజాత ,ఉపాధ్యాయులు శ్రీనివాస్ ,లిల్లికుట్టి, నవ్య, మేఘన ,రాజేశం నర్మదా లక్ష్మి , మంజు ,మహేష్ ,విలాస్ లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సోనాపూర్ గ్రామ పంచాయతీలో కొత్త పాలకవర్గంతో తొలి గ్రామ సభ

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రజా జ్యోతి జనవరి 23:** వాంకిడి మండలం, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని సోనాపూర్ గ్రామ పంచాయతీలో ఈ రోజు కొత్త పాలకవర్గం సమక్షంలో తొలిసారిగా గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పంద్రం సురేష్ మాట్లాడుతూ, రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని నీటి సమస్యలపై గ్రామ సభలో విస్తృతంగా చర్చించామని తెలిపారు. గ్రామంలో తాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే గ్రామంలోని వీధి దీపాలు, శానిటేషన్, రహదారులు తదితర మౌలిక సమస్యలపై కూడా సభలో చర్చించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను నమోదు చేసి దశలవారీగా పరిష్కారం చూపుతామని పాలకవర్గం హామీ ఇచ్చింది. ఈ గ్రామ సభలో ప్రత్యేకంగా వార్డు మెంబర్లకు వారి వారి వార్డుల్లో ఉన్న సమస్యలను నమోదు చేసుకునేందుకు నూతన డైరీలను అందజేశారు. దీని ద్వారా గ్రామ సమస్యలపై స్పష్టమైన అవగాహనతో త్వరితగతిన చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పటేల్, అలాగే ప్రజలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని గ్రామ సభలో నిర్ణయించారు.



## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాతర ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 23 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలో జరగనున్న బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత పేర్కొన్నారు. శుక్రవారం గంగాపూర్ గ్రామాన్ని సందర్శించి, జాతర ఏర్పాట్లపై దేవాదాయ శాఖ అధికారులు, గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు ఇతర అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు రాకుండా త్రాగునీరు, పారిశుద్ధ్యం, వాహనాల పార్కింగ్, దుకాణ సముదాయాలు, భారీ కేడ్ల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. అలాగే, జాతరలో ప్రముఖుల సందర్శన, అత్యవసర సేవల కోసం అంబులెన్స్ మరియు ఇతర అవసరమైన ఏర్పాట్లను ముందుగానే చూసుకోవాలి అని ఆదేశించారు. ఈ సందర్భంగా బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చరిత్రను దేవాదాయ శాఖ అధికారుల నుండి తెలుసుకున్నారు. క్రమానుగుణంగా ఏర్పాట్లు జరిగేలా జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు సమన్వయం చేస్తున్నారు.





## ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టమ్ విరాళం

**రామకృష్ణాపూర్, జనవరి 23 (ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు మంచిర్యాల స్వరూప హాస్పిటల్ వైద్యులు డా. స్వరూప, డా. శరత్ బాబు దంపతులు సౌండ్ సిస్టమ్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు లక్ష్యంతో చదువుకుంటే ఉన్నత స్థాయికి చేరుకుంటారని సూచించారు. హెడ్‌మాస్టర్ వనజ డాక్టర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో హరీష్ రావును కలిసిన కెరమెరి సర్పంచ్

**కేరమరి జనవరి 23 ప్రజా జ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే గౌరవనీయులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారిని కెరమెరి గ్రామ సర్పంచ్ శ్రీ పెందోర్ ఆనందరావు గారు శుక్రవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కెరమెరి గ్రామ అభివృద్ధి, స్థానిక సమస్యలు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై సుదీర్ఘంగా చర్చ జరిగినట్లు సర్పంచ్ ఆనందరావు గారు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని మాజీ మంత్రి హరీష్ రావు గారు భరోసా ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.



## ప్రజాస్వామ్యాన్ని కాపాడేది ఓటు హక్కు మాత్రమే

**గ్రామ పాలన ఆఫీసర్ రాజ్ కుమార్**

**జైపూర్: జనవరి 23 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలంలోని దుబ్బ పల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం రోజున జాతీయ ఓటు హక్కు దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ పాలన ఆఫీసర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఓటు హక్కు పై గ్రామములో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా కీలకమైందని అన్నారు 18 సంవత్సరాలు దాటిన ప్రతి యువతి యువకులు ఓటు హక్కును కలిగి ఉండాలని ఎవరికైనా గ్రామాలలో ఓటు హక్కు లేకుంటే వెంటనే ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు తమకు ఇష్టం వచ్చిన నాయకుడిని ఓటు హక్కు ద్వారా మాత్రమే ఎన్నుకోవచ్చుని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజల చేత విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీలత శ్యామల అంగన్వాడి టీచర్ జాడిశ్యామల ఆశా కార్యకర్త సోదరీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు....



**వాంకిడి జనవరి 23(ప్రజాజ్యోతి ):** వాంకిడి మండలం లోని ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం పాల్గొని నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారు మాట్లాడుతూ నాకు రక్తాన్ని ఇవ్వండి.. నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని నినదించి, బ్రిటిష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ధీరుడు.భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాట పటిమను, దేశభక్తిని రగిలించిన ఆజాద్ హింద్ ఫౌజ్ అధినేత, శ్రీ నేతాజీ సుభాష్ చంద్ర బోస్ గారి జయంతి సందర్భంగా అందరికీ 'పరాక్రమ్ దివాస్' శుభాకాంక్షలు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు. నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుజిత్ సోనాపూర్ సర్పంచ్ పందరం సురేష్ బిజెపి జిల్లా కోశాధికారి కొలిపాక కిరణ్ కుమార్ బీజేవైఎం వాంకిడి మండల అధ్యక్షులు మండల వికాస్ బిజెపి నాయకులు దుర్గం ప్రశాంత్ సాయి వికాస్ గణేష్ నాగ అక్షయ్ తదితరులు పాల్గొన్నారు

# అలనాటి అపురూప దైవా రూపం..గ్రామంలో కొలువుదీరెందుకు వస్తే





**ఆసిఫాబాద్, జనవరి 23 (ప్రజాజ్యోతి):** పురాతన రాక్షసుల కాలంలో నాటిదిగా భావించే శిలా పలక వీర హనుమాన్ విగ్రహాహం ఒకటి వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ శివారులోని దైవాను రాగి చెట్టు పొరల్లో కొలువై చరిత్ర కలిగింది. ప్రతీ ఏటా గ్రామస్తులు శివారులోని రాగి చెట్టు పొరల్లో కొలువైన వీర హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు, మొక్కులు తీర్చుకునే వారు. ఊరి శివారులో వీర హనుమాన్ విగ్రహానికి పూజలు చేసేందుకు గ్రామస్తులు వాగులు, వంకలు దాటే వారు. అవి దాటిపోతోనే వీర హనుమాన్ ను దర్శించుకునెందుకు సాధ్యం అవుతుందనేవారు. ఇన్నాళ్లకు గ్రామస్తులంతా చర్చించి పురాతన రాక్షసుల కాలం కాలం నాటి వీర హనుమాన్ శిలా పలక విగ్రహాన్ని రాగి చెట్టు పోరాల్లో నుంచి గ్రామ రామ మందిరంలోని తేవాలని భావించారు.ఎట్టకేలకు పురాతన కాలంలో రాగి చెట్టు పొరల్లో కొలువైన అలనాటి వీర హనుమాన్ రూప శిలా పలక విగ్రహాన్ని శుక్రవారం ఆ దైవాను రాగి చెట్టు పొరల్లో కొలువైన వీర హనుమాన్ శిలా పలక విగ్రహాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామస్తులంతా ఒక్కపోద్దు లతో, పూజారులతో వీర హనుమాన్ విగ్రహాన్ని గ్రామ రామ మందిరంలోనికి ట్రాక్టర్ పైన జాతరగా తీసుకుని వచ్చారు. భక్తి శ్రద్ధలతో ఆయన నామ జపాన్ని స్మరిస్తూ భజనతో గ్రామంలోని ఊరేగింపుగా తీసుకువచ్చారు.ఏండ్ల నాటిగా ఎనకటి కాలంలో కొలువైన అలనాటి అపురూప శిలా పలక వీర హనుమాన్ మొట్టమొదటి సారిగా గ్రామ వీధుల్లో పొంటి అడుగులు వెయ్యగానే గ్రామస్తులు భక్తిని చాటుకున్నారు. గ్రామంలోని ఓ భక్తురాలు ఇంటివద్ద నుంచి నేలపై పాకుతూ వీర హనుమాన్ ని దర్శించుకుంది. అలనాటి కాలంలో ఉరి శివారులోని దైవాను రాగి చెట్టు పొరల్లో కొలువైన వీర హనుమాన్ విగ్రహం ఏకంగా గ్రామ మందురంలోనికి కొలువుదీరడానికి రావడం ఆయన రాక, ఆయన అడుగులను తాకేందుకు గ్రామస్తులు బారులు తీరారు. గ్రామ వీధులన్నీ, గ్రామమంతా ఆయన పేరుతోనే రోజంతా ముగిసింది. అలనాటి శిల్పాలు పురాతన శివాలయాల సమీపంలో,లేదా ఇలా ఊరి శివార్లలో కనిపిస్తాయి. ఇవి తరచుగా భారీ నల్లరాతితో, ఉగ్ర లేదా వీర రూపంలో, గదతో, శిలా రూపంలో, వేలాది సంవత్సరాల చరిత్రతో భక్తులను ఆకట్టుకుంటాయి. ఆ దైవా రూపాలు. రాక్షసుల కాలం నాటి వీర హనుమాన్ విగ్రహం గ్రామంలో కొలువైన సందర్భంగా గ్రామస్థులు, అన్నదానం, ప్రసాదాన్ని నైవేద్యంగా గ్రామంలో ఆయన జయంతి పండుగను తలపించింది. అలనాటి విగ్రహం వందల ఏళ్ల చరిత్రను కలిగి ఉందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.వీర హనుమాన్ విగ్రహం గద, కొండను మోస్తున్నట్లు, లేదా శత్రు సంహారక రూపంలో వీర రూపం శని దేవుడు ఆయన పాదాల క్రింద రూపం సైతం భయట పడిందన్నారు. రామాయణ కాలంతో లేదా రాక్షస సంహారంతో ముడిపడి ఉన్న స్థల పురాణాలను ఇలాంటి విగ్రహాలు కలిగి ఉంటాయని గ్రామ పెద్దలు వ్యక్తం చేశారు. చారిత్రక హనుమాన్ విగ్రహం గ్రామంలో కొలువుదీరడంతో గ్రామంలో వీర హనుమాన్ జాతర,పండుగను తలపించేలా నెలకొంది.వీర హనుమాన్ అలనాటి విగ్రహం ఇది చాలా శక్తివంతమైనదిగా, పురాతనమైనదిగా గ్రామ భక్తుల నమ్మకం అన్నారు.ఇది విపత్తులు, అంటురోగాలు, ప్రకృతి ఆగ్రహాల నుండి రక్షణ కోసం ఆరంభం. గ్రామస్తులు ఈ దేవతలను గ్రామ రక్షకులుగా భావించి, వారి ఆగ్రహాన్ని శాంతపరచడానికి పూజలు చేస్తారు. వ్యాధులు, వర్షాకాలం లోపాలు వంటి సమస్యలకు అతీంద్రీయ శక్తులు కారణమని నమ్మారు.ఈ భయాల నుండి బయటపడటానికి స్థానిక దేవతలు, ప్రకృతి శక్తుల ఆరాధన వ్యవస్థ ఏర్పడింది.ఈ ఆచారం గ్రామాన్ని దుష్టశక్తులు, విపత్తుల నుండి కాపాడటానికి ప్రాచీన విశ్వాసంపై ఆధారపడిందన్నారు.రాగి చెట్టుని దైవాను చెట్టుగా భావిస్తా మన్నారు. అలనాటి దేవుళ్ళ విగ్రహాలను పూజిస్తే పూర్వీకుల ఆశీస్సులు సైతం లభిస్తాయన్నారు. గ్రామ ఆరోగ్యాన్ని కాపాడుతుందని భావిస్తామని పేర్కొన్నారు.





# సమ్మక్క సారక్కలకు మొక్కులు చెల్లించిన పిల్లి రవి కుటుంబ సభ్యులు.

**మందమర్రి, జనవరి 23(ప్రజాజ్యోతి):** కోరిన కోరికలు తీర్చే వన దేవతలు సమ్మక్క సారక్కలకు తమ కోరికలు నెరవేరితే భక్తులు నిలువెత్తు బంగారం (బెల్లం), మేకతో అమ్మవారిని కొలుచుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో మంచిర్యాల అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటున్నట్లు తెలిపారు. పిల్లి రవి తండ్రి పిల్లి మల్లయ్య, పిల్లి రవి కూతురు శ్రీ నిత్యాల నిలువెత్తు బంగారాన్ని తులాభారం వేసి, అనంతరం పట్టణంలోని ఆయన నివాసంలో అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా పిల్లి రవి మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే వన దేవతలు సమ్మక్క సారక్క దేవతల కృప కటాక్షాలు ప్రజలందరి పై ఉండాలని కోరారు. ప్రజల ఆశీస్సులు, అమ్మవార్ల కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ తమపై, తమ కుటుంబం పై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి రవి కుటుంబ సభ్యులు, మిత్రులు, అనుచరులు, అభిమానులు పాల్గొన్నారు.

# రహదారిపై చీకట్లో వాహదారుల ప్రయాణమెల?

**మంచిర్యాలరూరల్ జనవరి23(ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణాన్ని పాత మంచిర్యాల గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు కలిపే కీలక మార్గమైన రాళ్లవాగు బ్రిడ్జి పై వీధి దీపాలు పనిచేయక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిర్మించిన ఈ బ్రిడ్జి ప్రస్తుతం చీకట్లో మునిగి,ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్నట్టు మారింది.ప్రతిరోజూ వందలాది ద్విచక్ర వాహనాలు,ఆటోలు, కార్లు ఈ బ్రిడ్జి మీదుగా ప్రయాణిస్తుంటాయి.అయితే రాత్రి సమయాల్లో లైట్స్ వెలగకపోవడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక చిన్నాపెద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినా కార్పొరేషన్ అధికారులు మాత్రం ఈ సమస్యను పట్టించుకున్న పాపానపోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడి కాలం గడుస్తున్నా, కనీస సదుపాయాలైన వీధి దీపాల నిర్వహణలో వైఫల్యం కనిపించడం పాలనా నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది.ప్రజల ప్రాణాలతో ముడిపడ్డ ఈ సమస్యపై ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, రాళ్లవాగు బ్రిడ్జి పై లైటింగ్ వ్యవస్థను తక్షణమే పునరుద్ధరించాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.



